ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

సోమవారం 07, ఏప్రిల్ 2025 | 16 పేజీలు





- ఘనంగా శ్రీరామనవమి వేడుకలు
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల, కొండా సురేఖ
- భక్తులతో కిక్కిరిసిన మిథిలా స్టేడియం
- రామయ్య కళ్యాణాన్ని వీక్షించి తరించిన భక్త జనం
- రామనామ జపంతో పులకరించిన భద్రాచలం
- సకల సౌకర్యాలు కల్పించిన అధికార యంత్రాంగం

# భూలోక స్వర్గంలో వైకుంఠ రాముడి కళ్యాణం





**రామనామ స్మరణతో మార్మోగిన భద్రగిరి**

**పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ దంపతులు**

**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం ఆదివారం మిథిలా స్టేడియంలో వైకుంఠాన్ని తలపించింది. ప్రత్యేకంగా అలంకరించిన శిల్పకళాశోభితమైన కళ్యాణ మండపంలో ఒక వైపు సీతారాముల కళ్యాణం జరుగుతుండగా .. మరోవైపు భక్తుల శ్రీరామ జయ రామ.. జయ జయ రామ స్మరణలతో మారుమ్రోగింది. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా వైకుంఠ రాముడి జగత్‌కళ్యాణాన్ని భక్తకోటి కన్నులారా తిలకించి పునీతులయ్యారు. అభిజిత్‌లగ్నంలో శ్రీరామచంద్రమూర్తి సీతమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సీతారాముల కళ్యాణ క్రతువు కొనసాగింది. శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు ఇరు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌ఘఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా రాష్ట్రాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు స్వామి వారికి సమర్పించారు. ముఖ్యమంత్రి సతీమణితో కలిసి వేడుకలలో పాల్గొన్నారు. అదేవిధంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖతో పాటు ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

8వ పేజీలో...







**నేడు రామయ్య పట్టాభిషేకోత్సవం**

**హాజరుకానున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**



- వచ్చారు... వెళ్ళారు ...
- భద్రాద్రి ప్రజల ఆశలపై నీళ్ళు చల్లిన సీఎం పర్యటన
- రామాలయ అభివృద్ధిపై సీఎంతో ప్రకటన చేయించడంలో విఫలమైన మంత్రులు
- మీడియాకు దూరంగా రేవంత్

2లో..

# ఆశలు గల్లంతు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

రాక రాక ముఖ్యమంత్రి వస్తున్నాడు ... అభివృద్ధి ఆమడ దూరంలో ఉన్న భద్రాద్రిపై వరాల జల్లు కురిపిస్తాడు ... అని ఆశల పల్లకీలో ఉయ్యాలూగుతున్న భద్రాద్రి ప్రజల ఆకాంక్షపై నీళ్ళు చల్లుతూ ఇటు భద్రాద్రి ఎదుర్కొంటున్న సమస్యలపై కానీ ... అటు రామాలయ అభివృద్ధిపై కానీ ఒక్క పలుకు కూడా పలకకుండా కేవలం ఆదివారం ముఖ్యమంత్రి పర్యటన సీతారాముల



2లో..

## చలువ పందిళ్ళు భక్తులకా ...? వీఐపీ వాహనాలకా ..?

**భద్రాచలం, ప్రభాతవార్త :**

శ్రీసీతారాముల కళ్యాణం కన్నులారా చూసి ... తరించి ... పులకరించడానికి ఆశేష భక్తజనం దేశ నలుమూలల నుంచి భద్రాచలం విచ్చేస్తారు. అట్టి శ్రీరామనవమి వేడుకలకు దేవస్థానం నుంచి

- -నవమి వేడుకల్లో బయటపడ్డ అధికారుల వైఫల్యం
- -మంచినీటి సరఫరాలో మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం
- -బ్రహ్మోత్సవాల వేడుకల పనుల్లో బయటపడ్డ నాణ్యతలోపం
- -భక్తులకు పూర్తిస్థాయిలో తలంబ్రాలు అందని వైనం
- -ట్రాఫిక్ నియంత్రణలో పోలీసు శాఖ విఫలం

## ఆశలు గల్లంతు

(మొదటి పేజీ తరువాయి..)

కళ్యాణమహోత్సవానికే పరిమితం అయ్యింది. 2015వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ కనీసం మీడియాతో మాట్లాడి కొన్ని హామీలను గుప్పించడం జరిగింది. కానీ నేటి ముఖ్యమంత్రి ఈ ప్రాంతంలో ఒక మీడియా ఉందని, మీడియాతో మాట్లాడాలని కానీ, ఇక్కడి ప్రజల మనోభావాలు తెలుసుకోవాలని కానీ ప్రయత్నం చేయకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. అంతేకాకుండా సీతారాముల కళ్యాణానికి విచ్చేసిన ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు సైతం ముఖ్యమంత్రితో పాటు లాంఛనంగా వచ్చారే తప్ప ముఖ్యమంత్రి వస్తున్నాడు. తనతో భద్రాద్రి అభివృద్ధికి అవసరమైన ప్రణాళికను తయారు చేసి ముందు ఉంచి వాటిపై చర్చించి ప్రకటన చేయించాలనే ఆలోచన ఏ కోశన కనపడలేదని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా ముఖ్యమంత్రి ఏ ప్రాంతంలో పర్యటించిన ఆ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక నివేదికను తయారు చేసి ఆ సమస్యల పరిష్కార దిశగా సీఎం నోట పరిష్కార దిశగా ప్రకటన చేస్తారు. ఆ విధంగా నివేదిక తయారు చేయడంలో ఇటు అధికారులు, అటు జిల్లా మంత్రులు పూర్తిగా విఫలమయ్యారు. అంతేకాకుండా మీడియాతో కనీసం ఒక్కమాట కూడా మాట్లాడించాలనే ఆలోచన కూడా మంత్రులు చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

# చలువ పందిళ్ళు భక్తులకా ...? వీఐపీ వాహనాలకా ..?

(మొదటి పేజీ తరువాయి..)

బ్రిడ్జి వరకు భక్తులకు ఎండ వేడిమి తగలకుండా చలువ పందిళ్ళను నిర్మించారు. అయితే రోడ్డుకు ఒక వైపున భక్తుల నడక దారి కోసం చలువ పందిళ్ళను మరో వైపున వీఐపీ, వీవీఐపీ, పోలీసు వాహనాల కొరకు ఏర్పాటు చేశారు. అయితే చలువ పందిళ్ళ మార్గాన్ని పూర్తిగా వీఐపీ, వీవీఐపీ, పోలీసు వాహనాల నిలిపుదలతో భక్తులు చలువ పందిళ్ళు ఉండి ఉపయోగం లేకుండా ఎండలో కాలినడకన బ్రిడ్జి మార్గానికి చేరుకున్నారు. తీవ్ర ఎండ వేడిలో చిన్నపిల్లలు, వృద్ధులు, నడిచివస్తుంటే చూపరులకు అయ్యో రామా ... ఏమిటి ఈ ఖర్మ ... కళ్యాణం చూడడానికి వచ్చిన భక్తులకు ఏర్పాటు చేసిన చలువ పందిళ్ళు వీఐపీల వాహనాలు సేదతీర్చడానికి ఉపయోగిస్తున్నారు ... భక్తులను ఎండ పాలు చేస్తున్నారని రామభక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఏ ఒక్క ఉన్నతస్థాయి అధికారి కానీ, జిల్లా మంత్రులు కానీ భక్తుల సౌకర్యాలను గుర్తించకుండా మిథిలాస్టేడియానికే పరిమితం అయ్యారు.

**-నవమి వేడుకల్లో బయటపడ్డ అధికారుల వైఫల్యం**

బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన శ్రీరామనవమి నాడు శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి వేలాదిమందిగా వచ్చిన భక్తులకు మౌలిక వసతులు కల్పించడంలో అధికారుల వైఫల్యం అడుగడుగునా కనిపించింది. దేవస్థానం అధికారులు సుమారు రూ.1.5కోటి నిధులతో చేపట్టిన బ్రహ్మోత్సవాల పనుల్లో నాణ్యత లోపాలు స్పష్టంగా కనిపించాయి. భక్తుల కోసం ఏర్పాటు చేసిన తలంబ్రాల కౌంటర్‌లో కళ్యాణం అనంతరం గంట వ్యవధిలోనే కొన్ని కౌంటర్‌లు మూసి







వేయడం ఆశ్చర్యాన్ని కలిపించింది. వేలాదిమంది భక్తులకు ఎంతో పవిత్రంగా భావించే తలంబ్రాలకు నోచుకోకపోవడం దేస్థానం అదికారుల పనితీరుకు అద్దం పడుతుంది. ఇకపోతే నిండు వేసవికాలంలో వచ్చే నవమి ఉత్సవాలకు భక్తులకు ముఖ్యంగాఏర్పాటు చేయాల్సిన మంచినీటి వసతి విషయంలో మిషన్‌భగీరథ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించింది. స్వచ్ఛంద సేవా సంఘాలు ఏర్పాటు చేసిన మజ్జిగ, మంచినీటి ప్యాకెట్లతో పాటు పానకాలే భక్తులకు శ్రీరామరక్షాగా నిలిచాయి. మంచినీళ్ళు తాగుదామన్న.. ప్రధాన కూడళ్ళ ఎక్కడ అందుబాటులో లేవని, ఇటువంటి దౌర్భగ్యమైన పరిస్థితి ఎన్నడూ లేదని, ఇది ముమ్మాటికి అధికారుల వైఫల్యమేనని భక్తులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా కళ్యాణం అనంతరం ముఖ్యమంత్రి భద్రాద్రి నుంచి బయలు దేరిన వెమ్మల్యే ఎక్కడ పోలీసు అధికారులు అక్కడే విధుల నుంచి సేదతీరడంతో ట్రాఫిక్ నియంత్రణ అస్తవ్యస్తంగా తయారైంది. ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయి నడకదారిన వెళ్ళే భక్తులకు కూడా కదిలే పరిస్థితి లేక రామాలయం ప్రాంతం నుంచి బ్రిడ్జి సెంటర్ వరకు ట్రాఫిక్ స్థంభించింది.

## యర్రా శ్రీకాంత్ మరణం పట్ల వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి

**ఖమ్మం, ప్రభాతవార్త**

సీపీఎం సీనియర్ నేత యర్రా శ్రీకాంత్ మరణం పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే ఖమ్మం శ్రీనివాస నగర్ లోని ఆయన స్వగృహానికి వెళ్లి శ్రీకాంత్ సతీమణి సుకన్య, కుమారులను ఓదార్చారు. మృత దేహాన్ని మధురై నుంచి ఖమ్మం తీసుకువచ్చేందుకు జరుగుతున్న ఏర్పాట్ల గురించి కుటుంబ సభ్యులు, సీపీఎం నాయకులను అడిగి తెలుసుకున్నారు. శ్రీకాంత్ కుటుంబ సభ్యులను ఓదార్చిన వారిలో బీఆర్ఎస్ పార్టీ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటక కృష్ణ, కార్పొరేటర్ తోట వీరభద్రం, మాజీ కౌన్సిలర్ కూల్



హోం ప్రసాద్, జర్నలిస్టులు రాంనారాయణ, ఆదినారాయణ, ఉత్తమ్, యర్రా అప్పారావు, వజినేపల్లి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు

## అంబరాన్నంటిన శ్రీరామనవమి వేడుకలు

**- ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలతోపాటు మండలాలు, గ్రామ గ్రామాన శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. ఈసందర్భంగా గ్రామగ్రామాల్లోని రామాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలను అంగరంగ వైభవంగా ఆయా కమిటీల సభ్యుల ఆధ్వర్యంలో దేవాలయాల పురోహితులు నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా జనగామ పట్టణంలోని పాతబీటు బజారులో 72వ శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని సంపత్కుమారచార్య కృష్ణమాచార్య సిద్ధాంతి, పురోహితులు అప్పయ్యశాస్త్రీతోపాటు వివిధ పండితులు ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పజ్జూరి గోపయ్య, మహంకాళి హరిశ్చంద్రగుప్త, పోకల లింగయ్య, పజ్జూరి జయహరి, ఐత శ్రీకాంత్, పోకల వేణు, నందుబజాజ్, సోమ హనుమంతరావు, బచ్చు అశోక్, బుస్స పాండు, కందుకూరు శ్రీనివాస్ గోవిందులోయ, అరుగుల శ్రీనివాస్, ద్వారకదాసు బజాజ్, అయిత శ్రీనివాస్, రమేష్, శంకర్ తదితరులు హాజరయ్యారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి వందలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి కళ్యాణం కన్నులార తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలను అందుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని స్థానిక కళ్లెంరోడ్డులోని భక్తమార్కండేయ స్వామి ఆలయంలో పూజారి మేడారం రవి ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**– లోక కళ్యాణమే సీతారాముల కళ్యాణం..:**

జిల్లాకేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ మూలబావి శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీ రామనవమి వేడుకలు ఆదివారం అంగరంగ మహా వైభవోపేతంగా నిర్వహించారు. దేవాలయం భక్తజన రామనామ స్మరణతో మారుమ్రోగింది. మూలమూర్తులకు ప్రాతఃకాల సేవాకాలం, ఆరాధనలతో మొదలైన వేడుకలు ధ్వజారోహణ, ఎదుర్కోల్లు ఉత్సవం, మండప ప్రవేశం, గణపతి పూజతో సీతారాముల కళ్యాణోత్సవం ప్రారంభమైనది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల రామనామ సంకీర్తనల నడుమ సుముహూర్తం జరిగింది. అనంతరం పుష్పమాలాంకరణ, కన్యాదానం, సీతారాముల గోత్ర ప్రవరలు, అక్షితారోపన, అష్టోత్తర శతనామార్చన, మహా భోగము, మహా నీరాజనము, మహా మంత్ర పుష్పము, అద్భుతమైన రీతిలో వైదిక పూజా క్రతువులను నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా మోహనకృష్ణ మాట్లాడుతూ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, లోకాభిరాముడు అయిన శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఈ దేవాలయంలో భగవత్ సంకల్పం, గత పదిహేను సంవత్సరాలుగా అత్యంత వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాముడి కృపాకటాక్ష వీక్షణాదులతో భక్తులు భోగభాగ్యాలు సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారని, లోక సంరక్షణ, లోక కళ్యాణమే సీతారాముల కళ్యాణం అని, సకల ధర్మాలకు రాముడే నిదర్శనమని, మానవాళికి ఆదర్శమూర్తియను రాముడి గుణగణాలను కీర్తించారు. దేవాలయ గౌరవ అధ్యక్షులు గజ్జెల నర్సిరెడ్డి మాట్లాడుతూ కన్నుల పండువగా జరిగిన శ్రీ రామ నవమి వేడుకలను నిర్వహించిన అర్చకులకు, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అర్చకులు మహాదాశీర్వచనం అందించగా దేవాలయ కమిటీ అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రముఖ ధార్మిక వరేణ్యులు ఛావలి చంద్రశేఖర్ శర్మ దంపతులు, కందాడి యాదగిరి రెడ్డి, మల్లారెడ్డి, యెల సాని కృష్ణమూర్తి, రాంబాబు, జక్కా నర్సిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, పాశం శ్రీశైలం, రాంప్రసాద్, కళ్లెం నాగరాజు, ఉమాకర్ రెడ్డి, ఉపేందర్, దామోదర్, వేణుగోపాల్, మధుసూధన్, సంజీవ పలువురు కమిటీ సభ్యులు తదితరులతో పాటుగా మహిళా భక్త బృందం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**– శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యేలు ..:**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఘనపూర్ మండలంతోపాటు స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ మరియు చిల్పూర్ మండలం నష్కల్ గ్రామాలలోని రామచంద్ర స్వామి ఆలయాల్లో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకలలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి వేద మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకను తిలకించారు. అనంతరం సీతా సమేతుడైన శ్రీ రామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పాలకుర్తి మండలం వల్మిడి శివారులో రాములు గుట్టపై రామాలయంలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డిపట్టు వస్త్రాలు సమర్పించారు. మాజీ మంత్రి దయాకర్ రావు స్వామి వార్లలను దర్శించుకున్నారు.

## కొర్లబోడుతండాలో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు


రఘునాథపాలెం ఏప్రిల్ 6 ప్రభాత వా ర్త:



రఘునాథ పాలెం మండలం లోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో శ్రీరామనవమి వేడుకలు భూక్యా చిన్నయ్య నాయక్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామంలోని ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ప్రతి కుటుంబంలో సంతోషం నింపాలని ఆ శ్రీరాముని ఆశీస్సులు ఎల్లవేళలా గ్రామ ప్రజలపై ఉండాలని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో భూక్యా చంద్రశేఖర్, భూక్యా భాస్కర్, భూక్యా వెంగల్, దారవత్ రవి,భూక్యా మలుసూర్, భూక్యా క్రిష్ణ, భూక్యా బాలు,చందల్, నాగి, అనిల్, అశోక్, కుమార్, భవ్సింగ్, వినోద్.. మరియు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జరిగిన సీతారామయ్య స్వామి కళ్యాణం

ఖమ్మం కల్చరల్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం ఖమ్మం నగరం వీ.డీ.ఓ స్ కాలనీ గివిబివీ ఫంక్షన్ హాల్ లో శ్రీ సీతా రాముల కళ్యాణం మహోత్సవం వేదపండితులచే నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం సుమారు ఐదు వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుంటుపల్లి శ్రీనివాసరావు, చెరుకూరి రమేష్,ఏపూరి మధుసూదన్ రావు, కాృమేడ్ వెంకటేశ్వర్లు, భవనాశి కేశవరావు పాపారావు భాస్కర్ రావు , సాయి తదితరులు పాల్గొన్నారు . కాలనీ వాసులు మరియు తుళ్లూరి కోటేశ్వరరావు నిర్మల దంపతులు వారి సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



## మజ్జిగ పంపిణీచేసిన ముస్లీంలు

ఖమ్మం కల్చరల్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త:




స వ మా జ ం లో మనుషుల మధ్య మతాల పేరుతో వైషమ్యాలు సృష్టించి తమ పబ్బం గడుపుకుంటున్న రాజకీయ పరిస్థితుల్లో మతాల్లో జీవించే ప్రజలు మాత్రం దీనికి బిన్నంగా సామరస్య వాతావరణంలో జీవించాలని సంకల్పంతో శ్రీరామ నవమి సందర్భంగా 42 వ డివిజన్ లోని ముస్లిం యువకులు షుమారు 10 డ్రమ్ములు అనగా 3 వేల మందికి మజ్జిగ పంపిణీ చేసారు.వైరా రోడ్డులోని స్థానిక నిజాం పేట మసీదు ప్రాంతంలో ముస్లిం యువకులు ఎండలో రోడ్డుపై వెళ్తున్న వారికి వాహనాల దగ్గరికి వెళ్లి మజ్జిగ గ్లాసులు పంచి పెట్టడాన్ని ప్రశంసించాలి.శ్రీరామ నవమి సందర్భంగా నిజాంపేట్ యువత అధ్వర్యంలో మజ్జిగ పంపిణి కార్యక్రమంలో పల్గున్న నిజాంపేట్ యువత , అహ్మద్(బాబా), జావీద్ ,అజీమ్ చోటు, అబ్బాస్, మహబూబ్ , షకీల్, యాకూబ్, సమద్, గౌస్ నిజాంపేట్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## తుకారం పోలీసుల అదుపులో అజయ్ కుమార్ ?

**-మూడు కేసుల కారణంగా అరెస్టు అంటూ ప్రచారం**

**-బల్లేపల్లి పాస్టర్ అరెస్టుతో భయాందోళ నలో కుటుంబం**

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 6 ప్రభాత వార్త :



రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల సంచలనం సృష్టించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం మరవక ముందే మరో పాస్టరును గుట్టు చప్పుడు కాకుండా పోలీసుల వాహనంలో తీసుకెళ్లినట్లు తెలుస్తోంది , ఖమ్మం జిల్లా బల్లేపల్లిలో పాస్టర్ అజయ్ కుమార్ ను పోలీసులు అదుపులో తీసుకున్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతుంది, సివిల్ డ్రెస్ లో వచ్చిన పోలీసులు అసలు అజయ్ కుమార్ ను ఎందుకు అరెస్ట్ చేశారో అందు పట్టకుండా ఉంది, ఖమ్మంలో పాస్టరు నుఅరెస్టు చేశారన్న విషయం తెలియగానే పాస్టర్లు పెద్ద ఎత్తున ఆందోళనలకు గురయ్యారు, ఖమ్మం పోలీసులు తెలియకుండా హైదరాబాదులోని తుకారం పోలీసులు సివిల్ డ్రెస్ లోవచ్చి పాస్టర్ అజయ్ కుమారును హైదరాబాద్ తరలించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళన గురయ్యారు, విశ్వసనీయసమాచారం మేరకు గతంలో అనేకమంది అజయ్ కుమార్ ను చంపుతామని ప్రచారం జరిగిన విషయం తెలిసిందే, ఈ నేపద్యంలో ఏదైనా జరిగి ఉండ వచ్చ నికుటుంబ సభ్యులు ప్రాణాలు అరచేతిలోపెట్టుకొని బిక్కుబిక్కుమంటున్నారు, సదరు పాస్టర్ పై మూడు కేసుల్లో అరెస్టు చేశారని విషదమవుతుంది, ఖమ్మం పోలీసులు మాత్రం తమకేమీ తెలియదు అన్నట్లుగా చెప్పక వస్తున్నారు, ఒకవైపు పాస్టర్ పగడాల ప్రవీణ్ మిస్టరీ వీడక ముందే ఖమ్మంలో పాస్టర్ అజయ్ కుమార్ అరెస్టు వెనక గల కారణాలను తెలియాల్సి ఉంది, ఈ విషయమై ఖానాపురం హవేలీ ఇన్స్పెక్టర్ రడం భాను ప్రకాష్ ప్రభాత వార్తతోమాట్లాడుతూ తమకేమీ తెలియదని కనీసం సమాచారం కూడా లేదనీ వివరించారు,

## బాల్యమిత్రుల ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్ల ఉచిత పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల తిరుకళ్యాణ మహోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాలనుండి విచ్చేయు భక్తుల దాహార్తి తీర్చేందుకు, భద్రాచలంలోని బాల్య మిత్ర బృందం నన్నపనేని (కొర్రజుల గుట్ట) స్కూల్ పూర్వ విద్యార్థులచే, యాత్రికులకు 8000 మజ్జిగ ప్యాకెట్ల ఉచిత పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ అధ్యక్షులు లయన్ యేగి సూర్య నారాయణ మాట్లాడుతూ .. ఒక దగ్గర చదువుకున్న చిన్ననాటి స్నేహితులందరూ సమిష్టిగా కలసి ఇటువంటి సేవా కార్యక్రమాలు చపట్టడం అభినందనీయమని, వీరు ముమ్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ భూపతిరావు, అబ్రహాం, పూర్వ విద్యార్థులు కామిశెట్టి కృష్ణార్జునరావు, అడ్డాల నారాయణ స్వామి, కప్పెర శ్రీను, బాపనయ్య, మల్లాడ శ్రీధర్, ఖాదర్ బాషా, హెల్త్ కమ్యూనిటీ సభ్యులు పద్మజ, శ్రీదేవి, కృష్ణ వేణి, రాజేశ్వరి, వాణి, గాయత్రీ, శ్రీవాణి, లక్ష్మి పరమేశ్వరి, సత్య స్రవంతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలు కావస్తున్న వీధి దీపం వెలిగించరా సారు.

**-కార్యదర్శి ను అడిగి 15 రోజులైనా పట్టదా?**

వేంసూర్,ఏప్రిల్ 6,ప్రభాతవార్త:




వేంసూరు మండల పరిధిలోని వ్యాపార కేంద్రమైన మర్లపాడు గ్రాామలోని భీమవరం వెళ్ళే రహదారిలో బిసి కాలనీ సమీపంలో సుమారుగా వీధి దీపం వెలగక మూడు నెలలు కావస్తున్న వెలిగించరా ఎంపీడీఓ సారు అని సిఐటియు గ్రామ అధ్యక్షులు పర్సా అప్పారావు ఆదివారం మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి గత 15 రోజుల క్రితం కార్యాలయం వద్దకు మండల సీఐటియు కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ ను తోడ్కొని వెళ్ళి సమస్య తీవ్రతను వివరించగా మూడు రోజులలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని,ఆరు రోజులు తరువాత చరవాణి ద్వారా అడిగితే ఇంకా అవలేదా చూస్తా అని అంటూ ఆర్చర్యానికి గురి చేశారని,నేటికి వీధి దీపం వెలిగించిన పాపాన పోలేదని,మూడు నెలల కాలంలో రెండు మూడు సార్లు వీధి దీపాలు మరమత్తులు చేశారని ఆ సమయంలో అక్కడికి వెళ్ళి తెలిపితే వేస్తామని తెలిపి వేయలేదని,ఇకనైనా వేయాలని అప్పారావు కోరారు.

## శ్రీకాంత్ మృతికి తమ్మినేని జాన్ వెస్లీ సంతాపం

**శ్రీకాంత్ మృత దేహాన్ని సందర్శించి జెండా కప్పి నివాళులు అర్పించిన తమ్మినేని, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

ఖమ్మం, ఏప్రిల్ 6, ప్రభాత వార్త :!!



సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ (62 ) ఆదివారం మధ్యాహ్నాం తీవ్రమైన గుండెపోటుతో మధురైలో మరణించారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే పార్టీ కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్‌రావు మధురైలోని అపోలో హాస్పిటల్‌కి వెళ్ళి యర్రా శ్రీకాంత్ మృత దేహాన్ని సందర్శించి, పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.శ్రీకాంత్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో పార్టీ కేంద్ర కమిటి సభ్యులు ఎం.సాయిబాబు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జ్యోతి, బండారు రవికుమార్, పాలడుగు భాస్కర్, ఎం.డి.జహంగీర్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ డి.జి.నర్సింహారావు, రాష్ట్ర కమిటి సభ్యులు మాదాల భారతి, సుధాకర్‌రెడ్డి, నల్గొండ జిల్లా సెక్రటరీ వీరారెడ్డి, సూర్యాపేట జిల్లా సెక్రటరీ నాగార్జునరెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదదర్శి మల్లారెడ్డి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కొత్తగూడెం జిల్లా కార్యదదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, నవ తెలంగాణ ఖమ్మం జిల్లా మేనేజర్ ఎస్.డి.జావీద్, ఖమ్మం జిల్లా నాయకులు దొంగల తిరుపతిరావు, నవీన్‌రెడ్డి, మడుపల్లి గోపాల్‌రావు, వూరడి సుదర్శన్‌రెడ్డి, నంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు చింతలచెర్వు కోటేశ్వరరావు, బోనకల్ పార్టీ కార్యదర్శి కిలారు సురేష్ తదితరులు వున్నారు.

## ఆకాశమంత పందిరిలో రాములోరి కల్యాణం

ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 6 ప్రభాత వార్త



ఖమ్మం నగరంలోని చెరువు బజార్ లో ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా ఆకాశమంత పందిరిలతో వీణ వాయిద్యాలతో పచ్చని మామిడాకుల తోరణాల మధ్య వేదమంత్రాలతో శ్రీ సీతా రాముల వారి కళ్యాణం కన్నుల పండగగా ఘనంగా జరిపారు.శ్రీ సీతారాముల వారి కల్యాణానికి ఆలయ చైర్మన్ మాజీ మాడూరి సైదారావు దంపతులు తో వేసారి అంజయ్య, ములగుండ్ల వేణు,పీటల మీద కూర్చున్న వాళ్లు కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలను సమర్పించి సీతారాముల కల్యాణం ఘనంగా జరిపించారు.దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల ఉన్న భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారినీ దర్శించుకొని ఆశీర్వతులయ్యారు..అదేవిధంగా ముఖ్య అతిథులుగా ,తుమ్మల యుగంధర్, మార్కెట్ చైర్మన్ హనుమంతరావు, విచ్చేసి స్వామివారిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ప్రసాధవితరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో వీరబాబు, జానీ పాషా, అబ్బాస్, నాగేశ్వరరావు, రాంబాబు, వెంకన్న బాబు, ధనాలకోట రవికుమార్, రచ్చ రామారావు, సౌమ్య, చంద్రిక, విజయలక్షి ్మ, సంధ్య, మరియు డివిజన్ స్థానికులు, తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కల్లూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఒబుల్ రావు బంజర గ్రామానికి చెందిన బానోతు చిన్నకృష్ణ , అతని రెండవ కుమారుడు బానోత్ వేణు, అదే గ్రామానికి చెందిన మాలోత్ అనిల్ అను ముగ్గురు ఈ నెల 5వ తేదీన హీరో గ్లామర్ మోటార్ సైకిల్ పై కల్లూరు నుండి ఓబుల బంజర గ్రామం వెళ్తుండగా కల్లూరు ఊరు బయటగల నక్షత్ర బిర్యాని హోటల్ వద్దకు వచ్చేసరికి ఖమ్మం వైపు నుండి కల్లూరు వైపు వస్తున్న పల్సర్ మోటార్ సైకిల్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ముందుగా వెళుతున్న వాహనమును అధికమించు క్రమంలో రాంగ్ రోడ్ లో వచ్చి బానోత్ చిన్నకృష్ణ కుమారుడు వేణు నడుపుతున్న మోటార్ సైకిల్ ను ఎదురుగా గుద్దగా భానోత్ వేణు అక్కడికక్కడే మృతి చెందాడు . మోటార్ సైకిల్ పై వెనకాల కూర్చున్న బానోత్ చిన్నకృష్ణ మాలోత్ అనీల్ లకు స్వల్ప గాయాలు కాగా, పల్సర్ మోటార్ సైకిల్ ను నడిపిన వ్యక్తి బయ్యవరపు జస్వంత్ సాయి, అతని బైక్ వెనుక ఉన్న వ్యక్తికి కూడా గాయాలు కాగా భానోత్ చిన్నకృష్ణ కంప్లైంట్ మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పర్ణశాల క్షేత్రంలో ఘనంగా రామయ్య కళ్యాణం



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల క్షేత్రంలో శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రధాన ఆలయంలో మూలమూర్తులకు అర్చక స్వాములు ఎంతో నిష్టగా ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా ధృవమూర్తుల కళ్యాణాన్ని నిర్వహించారు. కోలాట భక్త బృంద నడుమ వేదమంత్రోచ్చారణ మధ్యన భజంత్రీల మంగళ వాయిద్యముల తో తిరువీధి సేవగా ఆలయము నుండి కళ్యాణ మండపం వరకు ఊరేగింపుగా వెళ్లి కళాసంశోభితమైన కళ్యాణ మండపం నందు అత్యద్భుతంగా తిరుకళ్యాణ మహోత్సవాన్ని సాంప్రదాయ అనుసారంగా నిర్వహించారు. దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు స్వామి వారి దర్శనం చేసుకుని తరించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి భవాని రామకృష్ణ, ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్, ఎంపీడీవో బి.రామకృష్ణ, సిఐ అశోక్ కుమార్,ఎస్సై వెంకతప్పయ్యల నేతృత్వంలో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.







# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**బూర్గంపహాడ్ , ఏప్రిల్ 7,ప్రభాతవార్త:**
శ్రీరామనవమి సందర్భంగా బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో , మొరంపల్లి బంజర గ్రామంలోని రామాలయంలో, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని కొలువైయున్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో బుధవారం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సత్యవ్రత శర్మ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు గావించి ఆలయ ప్రధాన అర్చకులు కొండపాక మురళీకృష్ణమాచార్యులు, వేద పండితులు ఆధ్వర్యంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. కళ్యాణ అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుండి గ్రామ పురవీధులలో ఉత్సవ మూర్తులను ఘనంగా ఊరేగించారు. మహిళలు చిన్నారుల కోలాటం నృత్యాలు అల్లరించాయి. బ్రహ్మోత్సవాలలోని చివరి రోజు నేటి ఉదయం ద్వారా తోరణం ధ్వజ కుంభ ఆరాధనలు శ్రీ లక్ష్మీ హోమము మహా పూర్ణాహుతి మూర్తి కుంభ ఉత్వాసన కుంభ ప్రోక్షణ శ్రీ చక్రస్నానం (అవబృంద స్నానం), నివేదన, తీర్థ ప్రసాద గోష్టి, సాయంత్రం 4 గంటలకు ధ్వజ ఉద్వాసనం శ్రీ పుష్పయాగం ద్వాదశ ఆరాధనలు, సప్తవరణం మహాదాశీర్వచనం, పవళింపు సేవ. ఉత్సవ పరి సమాప్తి తో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దౌపాటి కృష్ణమూర్తి , మొండిద్దుల వెంకటేశ్వర రెడ్డి, ఎడమ కంటి పిచ్చిరెడ్డి ,పాలెం లక్ష్మిరెడ్డి, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి , రామకృష్ణ బూసి రెడ్డి వీరారెడ్డి, మారం రామాంజి రెడ్డి, సింగం రెడ్డి అంకిరెడ్డి సోము వెంకటసుబ్బారెడ్డి, సోము పిచ్చిరెడ్డి , గంగాధర్ రావు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అర్ధరాత్రి సిపిఎం నాయకుల అరెస్టులను ఖండించండి

**భద్రాచలంక్రైం, ఏప్రిల్ 6,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై ధమనకాండ సాగిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీరామనవమికి భద్రాచలం పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు భద్రాచలం పట్టణంలో సిపిఎం నాయకులను ముందస్తు అరెస్టులు చేయటం అప్రజాస్వామిక చర్యగా సిపిఎం ఆరోపించింది. అర్ధరాత్రి సిపిఎం నాయకులను అరెస్టు చేయడాన్ని పార్టీ పట్టణ కమిటీ తీవ్రంగా ఖండించింది.ఇలా ప్రశ్నించే గొంతులను ఎంతకాలం అనిచివేస్తారని, ప్రజా ఉద్యమాలను అణిచివేయటం కాంగ్రెస్ ప్రభుత్వం తరం కాదని, అర్ధరాత్రి పోలీసులు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, డి సీతాలక్ష్మి, సీనియర్ నాయకురాలు నాదెళ్ల లీలావతి,బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లను అరెస్టు చేసి ఎక్కడో కిన్నెరసాని పోలీస్ స్టేషన్ కు తరలించడం హేయమైన అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎంబీ నర్సా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు లు ఒక ప్రకటనలో ఖండించారు. భద్రాచలం పట్టణ సమస్యలు పరిష్కారం చమని కోరడం నేరమా అని అన్నారు. సిపిఎం అంటే పాలకులకు భయం ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్ర విభజనలో నష్టపోయిన భద్రాచలం ప్రాంతాన్ని అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం పార్టీ గత అనేక సంవత్సరాలుగా పోరాడుతూనే ఉన్నదని, గత పాలకులు భద్రాచలం పట్ల తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేశారని నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడవడం సరైనది కాదని అన్నారు. గోదావరికి ఇరువైపులా కరకట్ట నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేసి పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లేందుకు అనుమతి కోరితే అరెస్టులు చేస్తారా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్ధరాత్రి అరెస్టులు, లాఠీ చార్జీలు, అక్రమ కేసులు ఎటువంటి పద్ధతులు మానుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రామభక్తుల సేవలో ఆల్ పెన్షనర్స్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంకు లక్షలాదిమంది భక్తులు శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణము చూసి తరించడానికి దేశం నలుమూలల నుండి భక్తులు భద్రాచలం వచ్చారు. వచ్చిన భక్తులకు భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం ముందు శ్రీ సీతారామ చంద్రుని చిత్రపటానికి తుమ్మలపల్లి ధనేశ్వర రావు, చల్లగుల్ల నాగేశ్వరరావు. ఎం.వి.ఎస్ నారాయణ, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు పూల దండలు వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు పానకం, వడపప్పు,చల్లటి మజ్జగ ప్యాకెట్లు, చల్లటి మంచినీరు ప్యాకెట్లు, తియ్యటి పుచ్చకాయ ముక్కలు భక్తులకు ఇచ్చి ప్రారంభించారు. మధ్యాహ్నం సమయానికి ఆరు క్వింటాలు పుచ్చకాయలు, 3వేల మంచినీటి ప్యాకెట్లు , 2000 మజ్జిగ ప్యాకెట్లు, ఐదు కేజీల వడపప్పు, 50 కేజీల బెల్లంతో పానకం తయారుచేసి భక్తులకు పంచారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, కేఎస్ఎల్వీ ప్రసాద్, డి కృష్ణమూర్తి, మాదిరెడ్డి రామ్మోహన్రావు, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, శీరాజబాబు, సుబ్బయ్య చౌదరి, శ్రీరామ్ శెట్టి కృష్ణ, విష్ణు మలకల బద్రీనాథ్, దార నళిని, శిరీష, కళావతి, పాల్గొని భక్తులకు పంచారు. ఈ మొత్తం కార్యక్రమంలో దుర్గాప్రసాద్, డి.వెంకటేశ్వర్లు కృష్ణయ్య, ఏఎస్ఐ సింహరావు, కాశయ్య, ఐలయ్య, టీ నాగేశ్వరరావు, వి. రాంబాబు, కిషన్ రావు, నారాయణ రావు, కొండలరావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# కనకదుర్గమ్మ కోవెలలో సీతారాముల కళ్యాణం



**సారపాక, ప్రభాతవార్త :**
బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ లో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి కోవెలలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణం కనులపండువగా సాగింది. ప్రతీఏటా శ్రీరామనవమి వేడుకలు పురష్కరించుకొని వాడవాడలా శ్రీ సీతారాముల కళ్యాణం జరిగింది. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వెల్ది శివసాయి కుమార్ శర్మ ప్రభాతవార్తతో మాట్లాడుతూ లోకకల్యాణం కొరకు ప్రతీఏడు వాడవాడలా ఈ వేడుకలు జరుపుకోవడం శుభసూచికమని, భద్రాచలం లో జరిగే శ్రీసీతారాముల కళ్యాణ తంతువలే ఇక్కడ కూడ కళ్యాణతంతు జరిగిందని, అన్నారు. ఈ కళ్యాణంలో సిలివేరు సోదరులు సతీసమేతంగా తోపాటు సారపాక గాంధీనగర్ భక్తులు అధిక సంఖ్యలో వీక్షించారు. భక్తుల సౌకర్యారు ఆలయకమిటీ చే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# సాయి మందిరం ఆధ్వర్యంలో యాత్రికులకు సేవలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**



భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరములో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం బాబాకు అభిషేకం జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు. శ్రీరామనవమి కి విచ్చేసిన యాత్రికులకు భక్తులు అందజేసిన విరాళాలతో ఆలయ ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు ఉదయం పానకం మజ్జిగ ప్రసాదం పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్ ఎస్.ఎల్.కాంతారావు దంపతులు బాబా ఆలయంలో పూల అలంకరణ చేయించారు. పలువురు భక్తులు విరాళాలు అందించగా విచ్చేసిన యాత్రికులకు పలు సేవలు అందేలా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో మిగతా సభ్యులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర ప్యాకెట్లు పానకం పంపిణీ

**బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 7,ప్రభాతవార్త:**



శ్రీరామన వమి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా భద్రాచలం విచ్చేస్తున్న భక్తులకు శ్రీకృష్ణ మందిర్ సేవ సమితి గాంధీ నగర్ సారపాక యాదవ సంఘం ఆధ్వర్యంలో సారపాక సెంటర్లో కేకే సివిల్ సప్లయర్స్ కన్నెబోయిన కృష్ణార్జునురావు షాపు వద్ద ఆదివారం 300 లీటర్లు బెల్లం పానకం,వంద కేజీల పులిహోర పాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గల్లా నాగభూషయ్య, బొడ్డు నరసింహారావు, గల్లా సైదేశ్వర రావు, పిల్లి శ్రీను, ఎంఎం వి వెంకటరామయ్య, శీలం పెద్ద సీతారామయ్య ,పిడుగు కొండలరావు ,బండారు సత్యనారాయణ ,మల్లంపూడి గణేష్ కుమార్ ,కన్నెబోయిన కృష్ణార్జున రావు ,సంగినేని అంజి, గల్లా రామకృష్ణ ,ఆకుమల రామకృష్ణ పాల్గొన్నారు.

# శ్రీరామనవమి ఉత్సవాల్లో ఐక్యతను చాటుదాం

- ఊరూ..వాడా ఒక్కతాటిపైకి రావడం అభినందనీయం
- రెట్టింపు ఉత్సాహంతో పండుగలు జరుపుకుందాం
- సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న సాబీర్‌పాషా
- బస్టాండ్ సెంటర్‌లో మహా అన్నదాన కార్యక్రమం

కొత్తగూడెం, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:





శ్రీరామనవమి ఉత్సవాల్లో కులమతాలకు అతీతంగా పాల్గొని ఐక్యతను చాటుదామని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణంలోని బస్టాండు సెంటర్లో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని, రైల్వే స్టేషన్ సెంటర్లో ఎస్ కె టి సంస్థ ఏర్పాటు చేసిన ప్రసాద, మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని సాబీర్ పాషా ప్రారంభించారు, అనంతరం పట్టణంలోని వివిధ సెంటర్లలో జరిగిన కళ్యాణోత్సవాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పండుగలవేళ ఊరూ.. వాడా ఏకమై ఉత్సహంగా సంబురాలు జరుపుకోవడం, పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో అనాదిగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటితరం కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, ముఖ్యానంగా యువకులు బాధ్యత వహించడం శుభపరిణామమన్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ భావితరాలకు ఈ సంప్రదాయాన్ని అందించడం హర్షణీయమన్నారు. భవిషత్తులోనూ పండుగలను రెట్టింపు ఉత్సహంతో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పల్లపోతు సాయి బాబు, నెరేళ్ల రమేష్, సత్యనారాయణ చారి, బండి నర్సింహ, దుర్గ, ఉత్సవ కమిటి సభ్యుల పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిద్దాం

- ప్రజలను ఐక్యం చేస్తున్న శ్రీరామనవమి ఉత్సవాలు
- మత విద్వేషాలు రెచ్చగొట్టే శక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:



అన్ని పండుగలు కలిసికట్టుగా జరుపుకొని మతసామరస్యాన్ని చాటడంతోపాటు భారతీయ సంస్క ృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సూచించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్లో జరిగిన సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని భక్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన పానకం పంపిణి, మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోదరభావంతో మెలగాలని, ఈర్ష్యాద్వేశాలకు దూరంగా ఉండాలని కోరారు. నవమి ఉత్సవాలు ధనిక, పేద, కుల వర్ణ తారతమ్యంలేకుండా ప్రజలనందరని ఏకం చేశాయని ఈ సంప్రదాయాన్ని కొనసాగించి శాంతియుత సమాజాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. కులాలు మతాల పేరుతో, ప్రాంతాల పేరుతో బిజెపి, ఆర్‌ఆర్‌ఎస్, బజరంగ్ దళ్ లాంటి శక్తులు ప్రజల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని, ఈ శక్తులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు వాసిరెడ్డి మురళి, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి మన దేశం ప్రతీకగా నిలుస్తోందని

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కొత్తగూడెం, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:



మత సామరస్యానికి మన దేశం ప్రతీకగా నిలుస్తోందని, ఒకరి మతాన్ని మరొకరు గౌరవిస్తూ పండుగలను కలిసి మెలిసి సహృధ్భావంతో జరుపుకోడం ఆనవాయితీగా వస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలోని శ్రీ సీతారాములవారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తిరిగి ఖమ్మం వెళ్ళుతూ మార్గం మధ్యలో కొత్తగూడెం పట్టణంలోని 22వ వార్డు మాజీ కౌన్సిలర్ మసూద్ దంపతుల ఆధ్వర్యంలో ఉర్దూఘర్ ఎదురుగా ఏర్పాటు చేసిన పానకం, ప్రసాధ పంపిణి కార్యక్రమలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... శ్రీరాముడు ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్ధించినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండేలా ఆ శ్రీరాముని దీవెనలు మనందరిపై ఉండాలని ఆకాంక్షించాను. రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు కుల, మతాలకు అతీతంగా మతసామరస్యాన్ని పాటిస్తూ తీర్ధ, ప్రసాదాలు పంపిణీ చేయడం శుభపరిణామం అన్నారు. అన్ని పండుగలు కలసికట్టుగా జరుపుకుని మతసామరస్యాన్ని చాటుతూ భారతీయ సంస్క ృతి సాంప్రదాయాలను పరిరక్షించుకుందాము అన్నారు. ఈర్ష్యాద్వేశాలకు దూరంగా ఉండి సోదరభావంతో ఐకమత్యంగా ఉందాము అంటూ కోరారు. మత సామరస్యాన్ని చాటుతూ ఇలా అందరి పండుగలను ఆదరిస్తూ కలిసి మెలిసి అన్నదమ్ముళ్ళలా జరుపుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలవడం అభినందనీయం అన్నారు. సబ్బండ వర్గాలు సీతారాములవారి కళ్యాణ మహోత్సవ వేడుకలను కన్నుల పండుగగా జరుపుకునే అతి పెద్ద ఆద్యాత్మిక పండుగ అన్నారు. మతాలకు అతీతంగా ఒకిరినొకరు గౌరవించుకుంటు మత సామరస్యాన్ని పెంపొందించేలా కార్యాక్రమాలు నిర్వహిస్తున్న మసుద్ దంపతులను, ముస్లిమ్ సోదరులను అభినందించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళీ, నాగేంధ్రత్రివేదీ, వై శ్రీనివాస్ రెడ్డి, పూనెం శ్రీనివాస్, కెకె శ్రీను, బాల పాసి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గద్దర్ జయంతి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:



తెలంగాణ ముద్దుబిడ్డ, యుద్దనౌక గద్దర్ 76వ జయంతిని పోస్టాఫీస్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, వికలాంగులు, ఆటో డ్రైవర్లు, జిల్లా యువసేన అధ్యక్షతలో చింతలచెర్వు ఎర్నేస్ట్, గాంధీపథం ఆద్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఒబెద్కర్‌కు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గద్దరన్న యూత్ ప్రెసిడెంట్ చింతలచెర్వు ఎర్నెస్ట్, గాంధీపథం జిల్లా అధ్యక్షుడు గెర్షోమ్‌లు పాల్గొన్నారు.




## చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రాములోరి కల్యాణంలో కాపు సీతాలక్ష్మీ

కొత్తగూడెం, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:



శ్రీరామనవమి సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మీ కుటుంబ సభ్యులు, బంధువులు, పలువురు తాజా మాజీ కౌన్సిలర్లు కార్యకర్తలతో కలిసి, ఆదివారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బస్తి లోని హనుమాన్ టెంపుల్, గాజులరాజం బస్తి లో సీతారాముల కళ్యాణ మండపం, బర్మా క్యాంప్ లోని రామాలయం, సీఆర్పీ క్యాంప్ లోని హనుమాన్ టెంపుల్, రామవరం లోని చిన్న చమాన్ గణేష్ టెంపుల్ , శివాలయం లలో వైభవంగా జరిగినటువంటి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొని తలంబ్రాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హక్కులకన్నా బాధ్యత గొప్పదని రామ తత్వం చెపుతుంది, కష్టంలో కలిసినడవాలని సీత తత్వం చెబుతుంది కుటుంబ బాధ్యతలు పంచుకోవాలని లక్షణ తత్వం చెబుతుందని ఇలా రామాయణం సర్వ మానవాళికి ఆదర్శమని, రామరాజ్యం తరహాలో ప్రజలకు మంచి పాలన అందే విధంగా శ్రీరాముడి భక్తి ముక్తి కలిగి ఉండాలని అన్నారు. సీతారాముల ఆశీస్సుల తో కొత్తగూడెం ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ వేడుకల్లో తాజా మాజీ కౌన్సిలర్లు రుక్మంధర్ బండారి, అంబుల వేణుగోపాల్, వి విమల, నాయకులు కొండ స్వామి (కొండన్న ) యూసుఫ్ ,తారక్, గణేష్, వాస భారతి, నగేష్, మతిన్, శివ,శిరీష, రాధిక, చంద్రకళ, సుమ, ఈశ్వరి, నందిని, స్వాతి మరియు శ్రీరామ భక్తులు బిఆర్ఎస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్‌హెచ్‌పీస్ నాయకుల అరెస్టు

కొత్తగూడెం/సుజాతనగర్, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:



భద్రాచల శ్రీ సీతారామ కళ్యాణ మోహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కళ్యాణానికి స్వామివారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించే నిమిత్తం భద్రాచలంనకు విచ్చేసినారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ సంఘమైన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడినైన రాజేష్ నాయక్ అయిన తనను పోలీస్ శాఖ వారు ముందస్తు గా అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగింది. శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణానికి వెళ్ళవలసిన నన్ను ఈ విధంగా అక్రమ నిర్బధం చేయడం వలన తాను ఈ సంవత్సరం శ్రీ సీతారాముల కళ్యాణము చూడడానికి నోచుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ ముఖ్యమంత్రికి ఇది సమంజసం కాదని అభిప్రాయపడుతున్నాను. గిరిజనుల పక్షాన గిరిజనుల హక్కుల సాధనకై అనేక పోరాటాలు చేసి, గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తున్న గిరిజన సంఘ రాష్ట్ర నాయకుడినైన నన్ను అరెస్ట్ చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నానని అన్నారు.

# హరిజన వాడల్లో కన్నుల పండుగగా శ్రీరామనవమి వేడుకలు

**- నవమి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి**

**- భక్తులకు మహా అన్న ప్రసాదాన్ని ప్రారంభించిన అంకిరెడ్డి కృష్ణారెడ్డి**

చంద్రుగొండ ప్రభాతవార్త :



శ్రీరామనవమిని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండుగ నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని చంద్రుగొండ, మద్దుకూరు, బెండాలపాడు, గుర్రాయి గూడెం, రావికంపాడు, గానుగపాడు తిప్పనపల్లి, దామరచర్ల, సీతాయిగూడెం, రేపల్లెవాడ, తుంగారం, అన్నారం తండా, పోకలగూడెం, వెంకటాయ తండా, మంగయ్య బంజర, గ్రామాల్లో సీతారాముల కల్యాణాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా ఎన్నడూ లేని విధంగా కనీవిని ఎరుగని రీతిలో అయ్యన్నపాలెం ఎస్సీ కాలనీలో, అంబేద్కర్ నగర్, శ్రీరాంపురం, హరిజన వాడల్లో శ్రీరామనవమి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. సాంప్రదాయం ప్రకారం సీతారాములు కళ్యాణాన్ని నిర్వహించి. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. హరిజనవాడలో జరిగిన సీతారాముల కల్యాణ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి జిల్లా రైతు సంఘం సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పెద్దలతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# ఘనంగా సీతారాముల కల్యాణం

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:



పాల్వంచ శాస్త్రి రోడ్ లో ఉన్న భజన మందిరంలో శ్రీ సీతారాముల స్వామి వారి మూలవిరాట్లకు ఆదివారం ఉదయం ఏడు గంటలకి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో టౌన్ ఎస్ఐ సుమన్ దంపతులు, మున్సిపాలిటీ కమిషనర్ సుజాత పాల్గొన్నారు. రామాలయ ప్రాంగణంలో కళ్యాణ మహోత్సవం వర్తక సంఘం, రామాలయ భజన మందిరం భక్త బృందం వారిచే సంయుక్త ఆధ్వర్యంలో అతి వైభవంగా కళ్యాణ వేడుకలు జరిగాయి. ఈ కళ్యాణ వేడుకలలో సుమారుగా 15000 మందిపైగా భక్తులు వచ్చారు. వచ్చిన భక్తులందరికీ కూడా చల్లటి మంచినీళ్లు, పానకం, వడ పప్పు, తీర్థప్రసాదాలు, కళ్యాణ, తలంబ్రాలు, అన్న ప్రసాదం, ఏ లోటు లేకుండా పది స్టాల్స్ వేసి అందించడం జరిగిందని ఆలయ ఈవో రజిని కుమారి, శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ పర్యవేక్షక అధ్యక్షులు చలవాది ప్రకాష్ తెలియజేశారు. ఈ కళ్యాణమును ఆనంద్ శర్మ, వేద పండితులు వంశీకృష్ణ చార్యులు, అనేకమంది వేద పండితుల ఆధ్వర్యంలో జరిపించారు. డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా సెక్రెటరీ సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం, మహిపతి రామలింగం ఉప్పు శెట్టి రాహుల్, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణ పర్యవేక్షక కమిటీ సభ్యులు ఆరెంజ్ మెడికల్ శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, దోగిపర్తి సతీష్ మాలే రాజేష్, పెండ్యాల బ్రదర్స్, లక్ష్మీపతి, తాటికొండ సురేష్, సంక రవి కొప్పరపు రాము, దోమల ప్రవీణ్, మహిళా సేవాదళ్ సభ్యులు వంకదార ఇందిరా పెండ్యాల రోజలక్ష్మి, చలవాది రాజ్యలక్ష్మి సంకరమ, మోనిక, అందరూ కూడా చాలా సహకరించి ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అతి వైభవంగా జరిపించారు.

# రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గోపాలరావు

జూలూరుపాడు, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:




టియుసిఐ అనుబంధం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మండలానికి చెందిన ఏదులాపురం గోపాలరావు ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో తెలిపారు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర రెండవ మహాసభ లో గత పోరాటాలను సమీక్షించుకొని నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు మే 20వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం చేపట్టిన సమ్మెను చేయాలని పంచాయతీ కార్మికులకు గురితాడుగా ఉన్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ వర్కర్లకు జీతాలు పెంచి మల్టీపర్పస్ జీవో 51 రద్దు చేయాలన్నారు పలు డిమాండ్ల సాధన కోసం ఈ నెల 17న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయాలని రాష్ట్ర మహాసభలు ఇచ్చిన పిలుపులో భాగంగా కార్మికులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

# ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:



బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాల్వంచలోని స్థానిక ధమ్మపేట సెంటర్‌లో బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జెండాను పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఎగరవేసినారు. అనంతరం స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు... దేశం లోని ప్రజలు రోజురోజుకు బీజేపీ పార్టీ మీద విశ్వాసం పెంచుకుంటున్నారు అని అన్నార.ు ఈ దేశ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న పార్టీ కేవలం బీజేపీ నే అని బీజేపీ పార్టీలో మాత్రమే దేశం కోసం ధర్మం కోసం స్వార్థం లేకుండా పనిచేసే నాయకులు కార్యకర్తలు ఉంటారని వ్యక్తి గత స్వార్థాలు లేకుండా సమాజం కోసం పాటుపడే కార్యకర్తలు నాయకులు ఉండే పార్టీ బీజేపీ అని అన్నారు. కుల మతాల కు అతీతంగా ఈ దేశ ప్రజందరికి ఒకే విధంగా న్యాయం చెయ్యగల నాయకత్వం ఉన్న పార్టీ బీజేపీ అని అన్నారు అతి త్వరలో మిగిలిన రాష్ట్రాలలో కుడా కచ్చితంగా కాషాయ జెండా ఎగరవేసే సమయం ఆసన్నం అయినది అని అన్నారు. ఎటువంటి బ్యాగ్రౌండ్ లేకుండా ప్రధానులు కేంద్ర మంత్రులు ముఖ్య మంత్రులు పార్టీ లో కీలక బాధ్యతలు ఇచ్చే ఏకైక పార్టీ ఈ ప్రపంచం లోనే బీజేపీ అని అన్నారు. మోడీ అమిత్ షా నాయకత్వం లో బీజేపీ పార్టీ ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్, నారాయణ, ప్రశాంత్, దిలీప్, లక్ష్మణ్, శ్రీను, సీతారాములు, రాము, రాజు, నరేందర్, విజయ్, రాంబాబు, నరేష్, హాథిరామ్, సత్యం, వినయ్, రాంబాబు, జలీల్, రంజిత్, వినోద్, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# నవమి ఉత్సవాల్లో ఐక్యతను చాటుదాం

**- సీతారాముల కల్యాణంలో సాబీర్‌పాషా**

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:



శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోనీ భజన మందిరం రామాలయం, సీతారాంపట్నం రామాలయం వద్ద ఏర్పాటుచేసిన నవమి వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, నేరెళ్ల రమేష్ తోకలిసి పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ... శ్రీరామనవమి ఉత్సవాలతో ఐక్యత చాటుదామని అన్నారు. ఊరు వాడ ఏకమై ఐక్యమత్యంతో వేడుకలు నిర్వహించడం అభినందనీయమని, రెట్టింపు ఉత్సాహంతో పండగలు జరుపుకుందామని అన్నారు.




# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

ఆళ్లపల్లి ఏప్రిల్ 06 ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ఆళ్లపల్లి మర్కోడు గ్రామాలలో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతారామ చంద్ర స్వామి వారి ఆలయాలలో కన్నుల పండుగగా సీతారాముడు కళ్యాణ మహోత్సవము మర్కోడు గ్రామంలోనూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దయాకర్ చారి సతీమణి లక్ష్మీ ప్రసన్న అనుమోల అచ్యుత్ కృష్ణ అనూష దంపతుల వారిచే సీతారాముడు కళ్యాణం ప్రత్యేక పూజలు తో ఘనంగా నిర్వహించారు సీతారాముడు కల్యాణానికి అన్న ప్రసాద దాతలుగా రణం నారాయణ తాళ్లపల్లి రామ్మూర్తి వెలిశాల రామ్మూర్తి అనుమోల వెంకటేశ్వరరావు తాళ్లపల్లి నాగేశ్వరావు పొదిలి రాము తాటికొండ వెంకటాచారి వగలబోయిన సతీష్ తాళ్లపల్లి నవీన్ సీతారాముడు కళ్యాణానికి వచ్చినటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వచ్చినటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా యాసరపు సతీష్ మజ్జిగ పంపిణీ చేశారు. టెంట్ హౌస్ దాతగా సాంబయ్య సహకరించారు. సీతారామచంద్రస్వామి గ్రామాలలో ప్రచారానికి కీసర లాలు ఆటో నిర్వహించారు. ఆళ్లపల్లి గ్రామంలోని కళ్యాణానికి వచ్చినటువంటి భక్తులకి కమిటీ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవానికి ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రణం మల్లికార్జున్ వెంకటేశ్వర్లు సాగర్ వీరభద్ర చారి సద్గుణ చారి నరేష్ కళ్యాణ్ యాకయ్య సాగర్ రాకేష్ సతీష్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ సీనియర్స్ ఆధ్వర్యంలో ప్రసాదాల పంపిణీ

జూలూరుపాడు, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ సీనియర్స్ కార్యాలయం వద్ద క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఎస్సై రవి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి అధికారులకు తెలియపరుస్తూ సమస్యలు పరిష్కారం దిశగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తు ఇలాంటి సేవా కార్యక్రమాన్ని చేపట్టటం అభినందనీయమన్నారు ఇటీవల కాలంలోనే ప్రెస్ క్లబ్ సీనియర్స్ కమిటీ ఏర్పాటు చేసుకొని కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రెస్ క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు పులిహోర పానకం పంపిణీ ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మల్లయ్య ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు షేక్ జానీ, చాపల మడుగు నరసింహారావు, షేక్ బుడన్ పాషా, కాల్లూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక చంద్రశేఖర్, ఉసికెల రమేష్ అన్నవరపు జస్వంత్, కాశీ మల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

**- ముస్లింల మత విశ్వాసాలను గౌరవించాలి**

**- పర్సనల్ లా బోర్డు నిర్ణయాల మేరకు భవిష్యత్ కార్యక్రమం**




**మధిర ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వాక్ఫ్ సవరణ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం మధిరలోనీ జామియా మసీదులో సమావేశమైన కమిటీ సభ్యులు ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించారు. సందర్భంగా ముస్లిం ఐక్య కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ గౌసుద్దీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సవరణ చట్టం పేరుతో ఆమోదించిన చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, దేశంలో ముస్లింలు వారి వారి మత విశ్వాసాలను సాంప్రదాయ ఆస్తులను కాపాడేందుకు కేంద్రం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత సవరణ చట్టం ద్వారా వాక్కు బోర్డు కింద ఉన్న ఆస్తుల రక్షణకు భంగం వాటిల్లనున్నదని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఈ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ముస్లిం పర్సనల్ లా బోర్డు తీసుకునే నిర్ణయాల మేరకు పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ గౌసుద్దిన్ , సంయుక్త కార్యదర్శి షేక్ కరీమ్ , కేంద్ర కమిటీ సభ్యుడు షేక్ జానిమియా, మధిర మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు, షేక్ గాలిబ్, ఎండి.జమీర్, షేక్ జాకీర్ హుస్సేన్, సైదులు, సభ్యులు హైదర్ ఎర్రుపాలెం మండల అధ్యక్షులు షేక్ బాసిత్ అలీ కోశాధికారి షేక్ నాగుల్ మీరా, సభ్యులు జిలాని,బోనకల్ మండలం అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రాములోరి కళ్యాణ వేడుకలు

**- రామనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు**

**- ప్రసాద అన్నవితరణ కార్యక్రమాలు**



**మధిర ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

లోకాభిరాముడు శ్రీ సీతారామచంద్ర స్వాముల కళ్యాణ వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో పలు ఆలయాలు, ప్రాంతాల్లో వైభవోపేతంగా ఘనంగా నిర్వహించారు. పట్టణంలో ప్రముఖ సీతారామచంద్రస్వామి ఆలయం లో, రైల్వే కాలనీలోని కోదండ రామాలయంలో, లడక్ బజార్లోని దేశభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో, జిలుగుమడులోని కోదండ రామాలయంలో నిర్వహించిన కళ్యాణ వేడుకకు వందలాదిగా భక్తులు హాజరయ్యారు. భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగే క్రతువు రీతి న స్వామివారి జన్మ నక్షత్రం అభిజిత్ లగ్నం నందు వైకానన ఆగమన శాస్త్రక్తంగా వేద మంత్రాల నడుమ కళ్యాణ క్రతువులు పూర్తి చేశారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ, అన్న వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. రైల్వే కోదండ రామాలయం లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాంస్క ృతిక విభాగం ఆధ్వర్యంలో గడిచిన వారం రోజులుగా ఆలయ ఆవరణలో వివిధ కళా సంస్క ృతిక ప్రదర్శనలను నిర్వహించడం జరుగుతుంది. దేశభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో వేడుకల అనంతరం మురళి కోలాట బృందం చే సాంస్క ృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు. జిలుగుమాడు గ్రామంలో శ్రీ కోదండ రామచంద్రస్వామి ఆలయంలో 25 వ ఏడు శ్రీరామనవమి వేడుకలు ఆలయ ధర్మకర్త కొఠారి రాఘవ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన వేడుకలకు సంబంధించి స్వామివారికి ప్లాస్టిక్ పూలతో అలంకరణలు చేయడం వివాదంగా మారింది. ఆలయ ఈవో నిర్వహణ పరిస్థితులను పర్యవేక్షించకపోవడంతో పాటు భక్తుల మనోభావాలను ప్రశ్నించే విధంగా వ్యవహరించడంతో పలువురు భక్తులు ఈ విషయమై ఈవో ను ప్రశ్నించడం కనిపించింది. దాతలు భక్తుల సహకారంతో అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే దెందుకూరు , ఖమ్మంపాడు చిలుకూరు దేశినేని పాలెం రాయపట్నం మాటూరుపేట, సిద్ధినేనిగూడెం, రొంపి మల్ల, సిరిపురం గ్రామాలలో ఉన్న ఆలయాలలో శ్రీరామనవమి వేడుకలను, సీతారామచంద్ర స్వాముల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం



**- ప్రధాన ఆలయాలకు పోటెత్తిన భక్తజనం**

**బోనకల్, ప్రభాతవార్త :**

మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగాశ్రీరామ నవమి వేడుకలను ఆదివారం భక్తులు ఎంతో వైభవోపేతంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆల యాలను విద్యుత్‌కాంతులతో ఆలయ కమిటీ సభ్యులు ముస్తాబు చేసి సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు రాములోరి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు తండోపతండాలుగా కదిలి వచ్చారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. దీంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం చోటుచేసుకుంది.



**- గార్లపాడులో కమనియంగా రాములోరి కళ్యాణం...**

మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో సీతారాముల కళ్యాణం ఎడవెల్లి నాగేశ్వరరావు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆదివారం కమనీయంగా, వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని దాతలు తాత వెంకటేశ్వర్లు నాగమణి, తాతా లక్ష్మీనారాయణ సరస్వతి, తాత నరసింహారావు రమ దంపతుల సహకారంతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు.

**- రావినూతల, ముష్టికుంట్ల గ్రామంలో వైభవంగా కళ్యాణ మహోత్సవం...**

మండల పరిధిలోని రావినూతల, ముష్టికుంట్ల గ్రామంలో సీత రాముల కళ్యాణాన్ని గ్రామ ప్రజలు పెద్దలు కలిసి వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు తిలకించడానికి పోటెత్తారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి ఆయా గ్రామాల భక్తులు తిలకించడానికి తండోప తండాలుగా కదిలి వచ్చారు.




## తూము ప్రకాష్ రావు ఆశయాలను కొనసాగిస్తాం

**- 55వ బిపి, షుగర్, కంటి ప్రత్యేక క్యాంపు విజయవంతం**

**బోనకల్, ప్రభాతవార్త :**



పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన అమరజీవి తూము ప్రకాశ రావు ఆశయాలను కొనసాగిస్తామని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్, కంటి 55వ ప్రత్యేక క్యాంపు విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ బీపీ, షుగర్ పేషంట్లకు బత్తినేని ట్రస్ట్ వైద్యసేవలు ఓ వరమని అన్నారు. బిపి, షుగర్ పేషంట్లు తప్పనిసరిగా నెలకు ఒక్కసారి వైద్యపరీక్షలు చేయించుకొని క్యాంపు వైద్యులను సంప్రదించాలని కోరారు. ఈ క్యాంపులో 100 మందికి బిపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించగా, ట్రస్ట్ సభ్యులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, క్యాంపు సహాయకులు, ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావుల చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్, బోళ్ల ప్రసాదరావు, క్యాంప్ సహాయకులు ఆకెన పవన్, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ముదిగొండ ప్రభాతవార్త :**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల అధ్యక్షుడు అల్లిక శ్రీకాంత్ ఆధ్వర్యంలో ముదిగొండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద బిజెపి జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో అకుంఠిత దీక్షతో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉండటం వల్ల ఈరోజు ప్రపంచంలోనే అతి ఎక్కువ కార్యకర్తలు కలిగిన పార్టీగా ఎదగడం జరిగింది. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు మరియు నిరాశకు గురి కావడం జరిగింది. కావున రానన్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం కొట్లాడి తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టే దిశగా అడుగులు వేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదాపురం మాజీ సర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా, ఉన్న వెంకయ్య గారు, అధ్యక్షులు చావా కిరణ్, అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి, రంగయ్య , మునేశ్వర రావు, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ , తిరుమలయపాలెం మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ పాల్గొనడం జరిగింది.



వార్త




కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న దృశ్యం


పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న సీఎం దంపతులు, మంత్రి కొండా సురేఖ


డిప్యూటీ సీఎం భట్టి దంపతులు


సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు



కల్యాణ క్రతువునిర్వహిస్తున్న దృశ్యం


కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న దృశ్యం


పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న సీఎం







## భూలోక స్వర్గంలో వైకుంఠ రాముడి

# కల్యాణం

**–భూలోక స్వర్గంలో వైకుంఠ రాముడి కళ్యాణం**

చైత్రశుద్ధ నవమి రోజున అభిజిత్‌లగ్నంలో శ్రీసీతా రాముల కళ్యాణం నిర్వహించడం ఆనాధిగా ఆచారంగా వస్తుంది. నవమి రోజున అభిజిత్‌లగ్నం మధ్యాహ్నం సుమారు 12 గంటలకు సమయానికి వధూవరులైన సీతారాముల వారి ఉత్సవమూర్తుల శిల్పకళాశోభితమైన కళ్యాణ మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. నవాహ్నిక దీక్షను పూనిన అర్చకస్వాములు ముందుగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, యోత్రధారణ, యజ్ఞోపవీతధారణ నిర్వహించి రామయ్యకు అభిముఖంగా సీతమ్మవారిని ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా భక్తరామదాసు చేయించిన పచ్చలపతకం వరుడైన రామయ్యకు, చింతాకు పతకం వధువు సీతమ్మకు, శ్రీరామమాఢ లక్ష్మణ స్వామికి అలంకరించారు. ఈ సమయంలో తెలంగాణ ప్రభుత్వం తరుపున సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు స్వామి వారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వధూవరుల తలలపై జిలకర్రబెల్లం ఉంచి కళ్యాణతంతు కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవి ధంగా శ్రీరామదాసు చేయించిన మూడు సూత్రాల మాంగళ్యానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సీతమ్మవారి మెడలో కట్టడం ద్వారా కళ్యాణ వేడుకలో ముఖ్య ఘట్టం ముగిసింది. అనంతరం తలంబ్రాల కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ తంతు తరువాత సీతారాములకు తాత్కాలిక నివేదిన చేయించారు. నివేదన అనంతరం సీతమ్మ చీరకు రామయ్య పంచ కలుపుతూ బ్రహ్మముడి వేసి మంగళ హారతి అందించారు. అనంతరం సీతారాములకు శ్రీరామమాఢ, చింతాకుపతకం అలంకరించారు. బ్రహ్మముడి అనంతరం కళ్యాణం ముగించుకున్న సీతారాములను వేడుకగా పల్లకీలో భద్రాచలం పురవీధులో ఊరేగిస్తూరామాలయంలోనికితీసుకుని వెళ్ళారు.

**–హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల, కొండా సురేఖ**

శ్రీరామనవమి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని రామకళ్యాణాన్ని వీక్షించడానికి ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దంపతులు, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రెవెన్యూ గృహ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ, జౌళి సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, మధ్య ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరహరి, నల్గొండ, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, భద్రాచలం, పినపాక, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, కొత్తగూడెం శాసనసభ్యులు హాజరయ్యారు. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్‌లు దర్శించుకున్నారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలు మేళతాళాలతో స్వాగతం పలికారు. స్వామి వారి కళ్యాణ వేడుకలకు తెలంగాణ హై కోర్ట్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, ఎపి హై కోర్టు జడ్జి కృష్ణ మోహన్, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల జడ్జీలు రాజ గోపాల్, వసంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ నేతృత్వంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఉదయం 5 గంటలకు సెక్టార్ కు చేరుకుని సెక్టార్ లో ఏర్పాట్లను పర్యవేక్షించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడిమి దృష్ట్యా భక్తులు ఇబ్బందులు పడకుండా మిథిలా స్టేడియం చల్లదనంగా ఉండేవిధంగా మిస్ట్ ఫాగ్ ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజు నేతృతంలో పోలీస్ యంత్రాంగం పటిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేసింది.

**–నేడు రామయ్య పట్టాభిషేకోత్సవం**

ఆదివారం భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో ఆదివారం అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరిగింది. కాగా సోమవారం శ్రీరామయ్య వారి పట్టాభిషేక మహోత్సవం శోభాయమానంగా జరగనుంది. ఈ క్రతువుకు ప్రభుత్వం తరుపున లాంఛనాలతో గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ హాజరు కానున్నారు. పట్టాభిషేకం జరిగేంత వరకు ఈ క్రతువులో కుటుంబసమేతంగా పాల్గొని తిలకించనున్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా దేవస్థాన యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.


భక్తులకు పుస్తెల తాడు చూయిస్తున్న దృశ్యం


భద్రాచలం చేరుకున్న సీఎం


ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్న మంత్రి సురేఖ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి






స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు

# కల్యాణం...కమనీయం...

**- అత్యంత వైభవంగా సీతారాముల కల్యాణం**

**- కల్యాణాన్ని కనులారా తిలకించిన భక్తజనం**

**- అన్నదాన కార్యక్రమాలు**

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్06 ః**

శ్రీరామ నవమి పర్వాదినాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం అత్యంత అంగరంగ వైభవంగా వేద మంత్రాలతో నిర్వహించారు. మణుగూరు మండలంలోని అన్ని రామాలయాలను అత్యంత సుందరంగా మామిడితోరణాలు, అరటి ఆకులతో కళ్యాణ మండపాలను అలంకరించారు. ప్రతి వాడన శ్రీరాములోరి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి తీర్ధ ప్రసాదములు అందుకున్నారు. ఆయా ఆలయ కమిటీల నిర్వాహకులు భక్త జనం కోసం చలువ పందిళ్ళును ఏర్పాటు చేసి తరలి వచ్చిన భక్త జనానికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండ ఏర్పాట్లు చేసి మంచి నీళ్లు, మజ్జిగ, బెల్లం పానకం, పులిహోర అందజేశారు. శ్రీరాములోరి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.








## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ...



**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 6 ః**

మణుగూరు మండలంలోని పీవీ కాలనీ శ్రీకోదండ రామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం మణుగూరు ఏరియా మున్నూరుకాపు సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాములవారి కల్యాణంలో పాల్గొన్న జడ్జి రాజమల్లు

**కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్ ప్రగతి నగర్ శ్రీఉమామహేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పురోహితులు కొండవీటి దత్తాత్రేయ శర్మ, కొండవీటి కార్తికేయ కప్పర్తి శర్మ, హన్మధాదిత్య బృందము సారధ్యంలో శ్రీ సీతారామ కళ్యాణం నిర్వహింపబడింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మేరెడ్డి జనార్దన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది జీ.వీ.కే. మనోహర రావు, మద్దినేని వెంకటేశ్వర్లు, రవి, ఇల్ల నాగేశ్వరరావు,గునిపాటి పుష్పలత, రమ్య, భాగ్యలక్ష్మీ, తదితరులు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## సింగరేణి హైస్కూల్‌లో సీబీఎస్‌ఈ అమలు చేయాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు**


**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 6 ః**




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలు నందు సీబీఎస్‌ఈ సిలబస్ ప్రవేశపెట్టాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పినపాక ఏజెన్సీలోని ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నడుస్తున్న మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూల్‌ను పైలెట్‌ప్రాజెక్టుగా తీసుకొని యాజమాన్యం కొత్తగా సీబీఎస్‌ఈ సిలబస్ అమలుచేయాలన్నారు. సింగరేణి సంస్థ సీఅండ్‌ఎండీ ప్రత్యేకంగా మణుగూరు ఏరియాపై దృష్టిసారించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బంగారి పవన్‌కుమార్, మస్తాన్, రాజ్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, బద్దం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా రామయ్య కల్యాణం

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:**



మండలంలో శ్రీ సీతారాములవారి కల్యాణాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన లక్ష్మీదేవిపల్లితో పాటు అన్ని పంచాయతీల్లో ఉన్న ఆలయాల్లో సీతారాముల కల్యాణాన్ని జరిపించారు. వైభవోపేతంగా జరిగిన కల్యాణాన్ని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చలువ పందిర్లు ఏర్పాటు చేశారు.



## రామయ్య సేవలో నానమ్మ ట్రస్టు

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన లక్ష్మీదేవిపల్లిలో శ్రీరామనవమి సందర్భంగా నానమ్మ చారిటుబల్ ట్రస్టు త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, గొల్లపూడి వీరేంద్ర చౌదరిల ఆధ్వర్యంలో భక్తులకు పానకం, మజ్జిగ పంపినీ చేశారు. భద్రాచలం వెల్లివచ్చే భక్తులతో పాటు పాదచారులు, వాహనదారులకు వీటిని అందించి రామయ్య సేవలో తరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, వీరపనేని రామకృష్ణ, ప్రిన్సిపాల్స్ సురేష్, శ్రీనివాస్‌సింగ్, హనుమంతరావు, అప్పారావు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు సీతారామ కల్యాణ మంటపాల్లో నవమి వేడుకలు

**- పాల్గొన్న కొత్వాల శ్రీనివాసరావు**

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:**



శ్రీరామనవమి సందర్భంగా పాల్వంచ పట్టణంలో జరిగిన సీతారాముల కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. పట్టణ పరిధిలోని పాత పాల్వంచ అభయాంజనేయ స్వామి దేవాలయంలో, అయ్యప్ప స్వామి దేవాలయంలో, పాల్వంచ భజన మందిరం రామాలయంలో, బొల్లేరు గూడెం రామాలయంలో, సీతారాం పట్నం, ప్రశాంతి నగర్ కాలనీ, వెంగళరావు కాలనీ, రాహుల్ గాంధీనగర్, జయమ్మ కాలనీ, శ్రీనివాస కాలనీలో ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలో కొత్వాల సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. అత్యంత వైభవంగా జరిగిన ఈ కళ్యాణ వేడుకల్లో వందలాదిమంది భక్తులు, మహిళలు ఆలయం ప్రాంతాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు... ఈ సందర్భంగా పలు మండపాల వద్ద జరిగిన అన్నదానం, పానకం, దద్దోజనం, పాయసం పంపనిల కార్యక్రమాలను కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కె ఆచార్యులు, మహిపతి రామలింగం, వై వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నల్లమల్ల సత్యం, పైడిపల్లి మహేష్, షేక్ చాంద్ పాషా, కాపా శ్రీనివాసరావు, కాపర్తి వెంకటాచారి, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, సందు ప్రభాకర్, షేక్ షఫీ, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, దారా చిరంజీవి, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్ల సుందర్రావు, చిన్న పండు, మల్లిపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రమణీయం.. కమనీయం.. దర్గాలో రాములోరి కళ్యాణం..





**ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

ఇల్లందు సత్యనారాయణపురం అటవీ ప్రాంతంలోని హజరత్ నాగుల్ మీరా మోలా చాంద్ దర్గాలు రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. మతసామరస్యానికి ప్రత్యేకగా హజరత్ నాగుల్ మీరా దర్గా నిలుస్తుందనడానికి నిదర్శనమే శ్రీరామనవమి వేడుకల నిర్వహణ. దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ప్రతి సంవత్సరం సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. ఆదివారం దర్గా ఆవరణలో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని హిందూ సంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం దమ్మక్క వంశీయుల తో గోటితో ఒలిచిన తలంబ్రాలను దర్గాలో సమర్పించారు. ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా దర్గాకు కుల మతాలకు అతీతంగా మతసామరస్యానికి ప్రతీకగా సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తజనం విశేషంగా హాజరయ్యారు. అభిజిత్ లగ్న ముహూర్తమున పురోహితుల వేదమంత్రోచ్ఛరణల నడుమ సీతారామచంద్ర స్వాముల కళ్యాణాన్ని కమనీయంగా జరిపించారు. ఈ కళ్యాణ క్రతువును దర్గా మాలికులు దగ్గరుండి నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ దంపతులు సీతారామచంద్ర స్వాములకు తలంబ్రాలను సమర్పించారు. కళ్యాణాన్ని తిలకించిన భక్తి జనం ఎంతో పరవశించిపోయారు. అనంతరం భక్తులకు దర్గా కమిటీ సభ్యులు అన్నప్రసాదాలను అందించారు.

## విద్యార్థి దశలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలి

- తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్
- అట్టహాసంగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్

వార్షికోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**





విద్యార్థి దశలో ఎంచుకున్న లక్ష్యాలను సాధించేందుకు ఈ పోటీ ప్రపంచంలో అనుకున్నది సాధించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ ఆకాంక్షించారు. శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ స్టిమ్యులస్ 2025 వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ స్టిమ్యులస్ 2025 వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి జి.రాజగోపాల్ , స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్ రావు కొండా కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థుల కోలహలం మధ్యన ఘనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలకు కొంత సమయం కేటాయించి వారితో స్నేహపూర్వకంగా ఉంటూ వారిని సరైన మార్గంలో నడిపిస్తూ ఆనందకమైన జీవితాన్ని అందిచాలని కోరారు. విద్యార్థులు సెల్‌ఫోన్, సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా ఉంటూ పుస్తక పఠనానికి ఎక్కువ సమయం కేటాయిస్తూ అర్థంకాని విషయాలను ఉపాధ్యాయులు, మిత్రులు తల్లిదండ్రులతో చర్చిస్తూ మంచి జ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజం పట్ల అవగాహన కలిగి ఉండి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు అద్భుతమైన సౌకర్యాలను కల్పిస్తూ జాతీయ స్థాయిలో విజయాలను సాధించి, అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నందుకు స్కూల్ యాజమాన్యానికి అభినందించారు. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థుల లక్ష్యాలను వారి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి నిరంతర ప్రణాళికతో ప్రస్తుత పోటి ప్రపంచానికి దీటుగా వారిని తిరుగులేని విజేతలుగా నిలిపేందుకు కృషిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, ప్రతి విద్యార్థి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరాలంటే తనలోని చెడు అలవాట్లకు వీడ్కోలు చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమములో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా గాంధీ చౌక్ శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

- కళ్యాణాన్ని తిలకించి పులకించిన భక్తజన సందోహం
- ఈనెల 10 వరకు కల్యాణోత్సవ సంబరాలు..

**ఖమ్మం కల్చరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**

జగదభి రామయ్య కళ్యాణోత్సవం ఆదివారం గాంధీ చౌక్ లో నయనానందకరంగా జరిగింది . చలువ పందిళ్ళ కింద రామాలయ కళ్యాణ వేదికపై రామయ్య, సీతమ్మల కల్యాణ వేడుకలు సాంప్రదాయ సిద్ధంగా నిర్వహించారు. వేద పండితులు కళ్యాణమంత్రాలతో లోకభిరాముని కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపారు. కళ్యాణ అనుక్రమణిక ప్రకారం వేద పండితులు శ్రీ సీతారాముల కల్యాణాన్ని వేలాది భక్తుల సమక్షంలో జైశ్రీరామ్ నామస్మరణల మధ్య వేడుకలను జరిపారు. విశ్వక్సేన ఆరాధన , పుణ్యాహవాచనం, హారతి ఆరాధన, సప్తపది, కన్యాదానం, సూత్రధారణ, యజ్ఞోపవేష క్రతువులను వరుసగా నిర్వహించిన అనంతరం పీటలపై కూర్చున్న దంపతులు మధుపర్కాలను కళ్యాణ వస్త్రాలను సీతమ్మవారికి, రామయ్యకు అందజేశారు. అనంతరం మహా సంకల్పం తర్వా త సుముహూర్తంలో జీలకర్ర బెల్లం వధూవరులకు పెట్టిన అనంతరం అభిజిత్ లగ్నంలో మాంగళ్యధారణ నిర్వహించి కల్యాణోత్సవాన్ని, తలంబ్రాలు వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవం జరుగుతున్నంతసేపు భక్తులు



తన్మయత్వంతో వేడుకలను తిలకించి పులకించిపోయారు. కల్యాణం అనంతరం భక్తులకు కళ్యాణ తలంబ్రాలను అందజేశారు. ఆ తర్వాత వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కళ్యాణ వేడుకలను, మహా అన్నదానాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ వేములపల్లి నగేష్, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. ఈ వేడుకల్లో ప్రముఖ యువ నాయకుడు తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు.సోమవారం కళ్యాణ రామయ్యకు పట్టాభిషేక మహోత్సవం, కనకాభిషేకం నిర్వహిస్తున్నట్లు వేములపల్లి నగేష్ తెలిపారు. ఈనెల 8వ తేదీన 108 సార్లు హనుమాన్ చాలీసా, 9వ తేదీన ఉదయం మహా పుష్పాభిషేకం, రాత్రి కుంకుమ పూజ, పదో తేదీ చివరి రోజున స్వామివారి పవళింపు సేవ నిర్వహిస్తున్నట్లు ఉత్సవాల కమిటీ చైర్మన్ వేములపల్లి నగేష్ తెలియజేశారు.

# ఇల్లెందు వార్త

## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్

**గుండాల ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



శనివారం రాత్రి అనంతోగు గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన మూగ జీవుల ఆపహరణ లో ప్రధాన నిందితుడు అయినటునటువంటి ముత్తాపురం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పూనెం సమ్మయ్య ని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించిన పిఎస్ఆర్‌పివిఆర్ యువసేన కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎస్కే ఖదీర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పడి చేసిన ఎలకల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇట్టి వ్యవహారం అనేది తన వ్యక్తిగతమని దీనికి పార్టీ కి ఎలాంటి సంబంధం లేదని ఇలా ప్రజలను గాని మూగ జీవాలను గాని పార్టీ వ్యతిరేక మరియు ప్రజా అసాంగిక కార్యకలాపాలకు పాల్పడిన ఎంతటి వ్యక్తి పైన అయినా ఇలాంటి చర్యలే తీసుకోబడుతుందని అన్నారు. ఇదిలా ఉండగా పూనెం సమ్మయ్య అనే వ్యక్తి తన వ్యక్తి గతంగా చేసినటువంటి దొంగతనాన్ని అడ్డు పెట్టుకుని నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుపై బురద జల్లే ప్రయత్నం చేయడం వారి అవివేకం అని అలాగే పార్టీ కోసం ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్న వ్యక్తుల పేర్ల ని ఇన్వాల్వ్ చేసి వారి మనోభావాలను దెబ్బ తీసే ప్రయత్నం చేయడం సమంజసం కాదని అన్నారు.ఇలా తప్పుడు ప్రచారాలు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, ఏఎంసి డైరెక్టర్ ఊకె బుచ్చయ్య, మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దార అశోక్, రోళ్లగడ్డ మాజీ సర్పంచ్ అజ్మీరా మోహన్, ముత్తాపురం మాజీ ఉప సర్పంచ్ మోకాళ్ళ శంకర్, మండల నాయకులు పాయం గణేష్, ఎస్.కె వాజీద్, సుతారి చంటి, ఎస్.కె ఖాసీం, నూనావత్ రవి, పల్లపు రాజేష్, గుర్రం పుష్పరాజ్,సోషల్ మీడియా నాయకులు మండలోజు కిరణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**గుండాల,ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**



శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు పడుగోనిగూడెం రామాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రామాలయంలో రామాలయ కమిటీ అధ్యక్షులు తిరుకోల్లూరి వెంకటేశ్వర్లు, హరిప్రియ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండాల, పడుగోనిగూడెం రామాలయాల్లో అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వీక్షించి భక్తులు తీర్థప్రసాదాలు ఆరగించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా రామాలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గత బిఆర్ఎస్ అడుగుజాడల్లో నడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - ప్రశ్నించే వారిని అరెస్ట్‌చేయడం దుర్మార్గం: అమర్లపూడి రాము

**దమ్మపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



గత బిఆర్ఎస్ ప్రభుత్వ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నడుస్తుందని, హామీల అమలుపై ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి రాము పేర్కొన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాచలం వస్తున్నారనే కారణంగా సిపిఐ మాస్‌లైన్ నాయకులను ముందస్తు అరెస్టులు దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం, నిర్బంధించడం పాలక ప్రభుత్వాలకు అలవాటుగా మారిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలయ్యేంతవరకూ పోరాడతామని అన్నారు. ఏజెన్సీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యుత్, మంచినీటి సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కార్మికవాడలో ఘనంగా రాములోరి కల్యాణం

**రుద్రంపూర్, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:**



రుద్రంపూర్. గౌతంపూర్ రామలయాంనందు శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది భక్తులు. దాతల సహకారంతో కన్నులపండుగగా కళ్యాణం, అన్నదానం నిర్వహించారు. భక్తులకు సకల సౌకర్యాలు ఆలయాకమిటీ వారు కల్పించారు. ఆలయ కమిటీ సభ్యులు అధ్యక్షులు రవీందర్, గోపు కుమారస్వామి, కాశర్ల సమ్మయ్య, వెంకటరమణ, సూర్యనారాయణ, వెంకటస్వామి, వెంకన్న, బాలాజీ, గువ్వల వెంకటేశ్వర్లు, నర్సయ్య, గడప శేఖర్ తదితరులుపాల్గొన్నారు.

# అల్పాహార, ప్రసాదం, పానకం పంపిణి

**కొత్తగూడెం, ఏప్రిల్ 6 – ప్రభాతవార్త:**

శ్రీ రామనవమి సందర్భంగా ఎస్‌కేటీ గ్రూప్ అఫ్ కంపెనీస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం రైల్వే స్టేషన్ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకకు హాజరైన భక్తులకు, భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకకు వివిధ వాహనాలలో వెళ్లే యాత్రికులకు సుమారు 1000 మందికి కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంగణం లో అల్పాహార ప్రసాదం, వడపప్పు పానకం పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సిపిఐ పార్టీ జిల్లా సెక్రటరీ షాబీర్ పాషా, కొత్తగూడెం మునిసిపల్ కమీషనర్ సుజాతల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఎస్‌కేటీ గ్రూప్స్ దోసపాటి రాము, దోసపాటి క్రాంతి, ఎస్‌కేటీ సిబ్బంది పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా నవమి వేడుకలు

## - ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవం

## - భక్తులకు అన్నసమారాధన

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ఆదివారం శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రం అశ్వారావుపేటలోని కెమిలాయిడ్స ప్రాంగణంలో, డ్రైవర్స్ కాలనీ, వడ్డెరబజార్, శిరిడిసాయిబాబ దేవాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, పాత రామాలయం, అటెండర్ కాలనీతో, ఆంజనేయ స్వామి దేవాలయంతో పాటు మండలంలోని తిరుమలకుంట, నారంవారిగూడెం, ఆసుపాక, నారాయణపురం గ్రామాల్లో నవమి పురష్కరించుకొని శ్రీ సీతారామకల్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఆయా దేవాలయాల వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణ వేడుకను ఘనంగా జరిపారు. భక్తుల సౌకర్యార్థం ఆయా ఆలయాల వద్ద ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి కల్యాణ క్రతువును వైభవోపేతంగా జరిపారు. స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు పానకాలు, పులిహోర ప్రసాదాన్ని అందజేశారు. పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, పాత రామాలయం, కెమిలాయిడ్స్, ఫైర్ కాలనీ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన మండపాల వద్ద భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం జరిపారు.



# సిపిఐ ఆధ్వర్యంలో నల్లమల గిరిప్రసాద్ 95వ జయంతి

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త**



సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నల్లమల గిరిప్రసాద్ 95వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జెండా ఆవిష్కరించి గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ 1950 దశకం నుండి నల్లమల సిపిఐ పార్టీలో ఉంటూ ఎన్నో ఉద్యమాల్లో ప్రధాన భూమికి పోషించారని అన్నారు. పార్టీకి ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివి అని అన్నారు. అశ్వారావుపేట ప్రాంతంలో కూడా ఎన్నో ఉద్యమాల్లో ముఖ్య భూమిక పోసించారని ఆయన పార్టీకి చేసిన కృషిని స్పూర్తిగా తీసుకొని ప్రతీ సిపిఐ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, నూకవరపు విజయ్‌కాంత్, జోగిరాజు, జాకీర్, బలరామ్, చీపుర్ల సత్యవతి, సూర్య కుమారి, రసూల్‌బీ, దస్తగిరి, పఠాన్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.






# రమణీయం సీతారాముల కళ్యాణం

**దమ్మపేట,ఏజెన్సీ ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**



సీతారాముల కళ్యాణం మండల పరిధిలో మందలపల్లి గ్రామంలోని రామాలయంలో కనుల పండగ సాగింది. రామనామ స్మరణతో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. అడపా రాంబాబు, అజయ్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అర్చకుడు స్వామివారి కల్యాణ తంతు నిర్వహించారు. స్వామివార్ల కళ్యాణానికి మైకులు ఏర్పాటు చేశారు. దీనితో జై శ్రీరామ్ నినాదాలతో గ్రామంలో ఆధ్యాత్మికత సంతరించుకుంది. ఇక్కడకు విచ్చేసిన గ్రామ పెద్దలు,భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో సీతారాముల కల్యాణాన్ని తిలకించారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# భక్తిప్రపత్తులతో రాములోరి కల్యాణం

**దమ్మపేట, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



శ్రీరామ నవమి పురష్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం దమ్మపేటలోని బాలాజీ వర్తక సంఘం ఆధ్వర్యంలో రాములోరి కల్యాణంను ఘనంగా జరిపారు. గ్రామ పెద్దలు దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, కక్కిరాల రత్నాకర్‌రావు, కక్కిరాల రమేష్, మాడా లక్ష్మినారాయణ కల్యాణ క్రతువులో పాల్గొనగా పురోహితులు కామవరపు మారుతీ శర్మ చేతుల మీదుగా అంగరంగవైభవంగా కల్యాణం జరిగింది. ఎంతో శాస్త్రోకంగా కల్యాణం జరిపి భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. శ్రీమర్రి భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆలయ స్థానాధిపతి చామర్తి సాయిప్రసాద్ శాస్త్రి ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామివార్ల కల్యాణంను జరిపారు. అదే విధంగా వైఎస్ఆర్ సెంటర్‌లో, బంజరా కాలనీలో, మార్కెట్ యార్డ్ రామాలయం, గౌడ బజార్‌లో, అర్బన్‌కాలనీలతో పాటు, సుధాపల్లి, అంకంపాలెం, ముష్టిబండ, పట్వారిగూడెం, మందలపల్లి, మొద్దులగూడెం, గండుగులపల్లి తదితర గ్రామాల్లో చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి తెల్లవారుఝామునుండే కల్యాణ వేడుక కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో వేదమంత్రోక్షారణల మధ్య భక్త జనసందోహం మధ్య శ్రీ సీతారాముల కల్యాణ వేడుక ఘనంగా నిర్వహించారు. కాగా పలు మండపాల వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు.



# మండలంలో అంగరంగ వైభవంగా రామనవమి వేడుకలు

**కారేపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**



సింగరేణి మండలంలో అనేక గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పేరుపల్లి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మకర్తలు పరస రాధా కిషన్ రావు పర్సా సత్య సాయి పరస రాఘవేంద్రరావు పరస హేమచంద్ర రావు పర్స శేషగిరిరావు సోదరుల ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. కొన్ని సంవత్సరాలుగా వారి పర్యవేక్షణ లో గ్రామస్తుల సహకారంతో ఆలయ పూజారి వెంకట శాస్త్రి సీతారాముల కళ్యాణం నిర్వహించారు. మాదారం గ్రామంలో గల రామాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజారి సురేష్ శర్మ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు తరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .మండల పరిధిలోని భీక్యతండ గ్రామంలో ఉన్న రామాలయ మందిరంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కళ్యాణన్ని తిలకించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త



ఆజ్మీరా బిచ్చనాయక్ ప్రారంభించారు.అదేవిధంగా మండలంలోని పలు రామాలయాల్లో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నులపండువగా రాములోరి కల్యాణం జరిపారు. ఒక్కరోజు ముందుగానే ఆల యాలను విద్యుత్కాంతులతో ముస్తాబు చేసిన ఆలయ కమిటీ సభ్యులు సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయాలకు తీసుకొచ్చారు. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో భాజాభజంత్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు.

# కామేపల్లిలో కన్నులపండుగగా సీతారాముల కళ్యాణోత్సవం

- వందలాది మంది భక్తులకు అన్నదానం
- వైభవంగా సీతారాముల ఊరేగింపు
- ఆకట్టుకున్న కోలాట ప్రదర్శనలు

**కామేపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

కామేపల్లిలో సీతారాముల కళ్యాణోత్సవంను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు.శ్రీరామనవమి పర్వదినంను పురస్కరించుకొని కళ్యాణోత్సవంను సాంప్రదాయ బద్ధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సవాలతో నిర్వహించారు.భక్తులు దంపతుల వారి గా కళ్యాణ మహోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు.కళ్యాణోత్సవంను తిలకిం చేందుకు భక్తులు భారీ సంఖ్య లో తరలిరావడంతో కామేపల్లి, హరిజనవాడ, గోపాలపురం, సాయిబాబా మందిరం,రామ కృష్ణాపురం సుపర్చల సహిత అభయాంజనేయ స్వామి, పెద్ద లచ్చ తండా,కొత్త తండా గ్రామా ల్లో ఆలయాలు కిటకిటలాడిపోయాయి.అదేవిధంగా బండిపాడు అభయాంజనేయ స్వామి ఆలయం, పండితాపురం,తాళ్లగూడెం గ్రామాల్లో మంగళ వాయిద్యాలతో సీతారాముల కళ్యాణోత్సవం మారుమ్రోగిపోయింది.వేదపండితులు సంప్రదాయ బద్ధంగా జగదభిరాము ని కళ్యాణం నిర్వహించడం జరిగింది. తొలుత ప్రత్యేకపూజలు, అభిషేకాలు నిర్వహించారు. తదనంతరం గ్రామపుర వీధుల్లో సీతా రాములను మేళ్ళతాళ్ళాలతో ఊరేగించారు. కళాణోత్యవానికి హాజరైన వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కన్నుల పండుగగా, కోలాహలంగా నిర్వహించిన ఈ సీతారాముల కళ్యాణోత్సవ కార్యక్రమంలో సీతారామ కళ్యాణోత్సవ కమిటీ సభ్యులు కన్నమాల వెంకటి, కామా వెంకన్న, కన్నమాల వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు,కన్నమా ల ముత్తయ్య, మంద మధు, మేదర భిక్షం, మేదర విక్రమ్, మేదర నాగేశ్వరరావు, మంచాల రాము, నీరుడు సాయి, కన్నమాల రాజు, కన్నమాల చెన్నయ్య. కామ కళ్యాణ్, మేదర వాసు, గౌతమ్, సిద్దు, హర్షిత్,నిఖిల్, ప్రవీణ్, రామ్ చరణ్,గడిదేశి గణేష్, భక్త మండలి కన్వీనర్ బైరోజు శ్రీనివాసచారి, గ్రామపెద్దలు




అమిరినేని వెంకటేశ్వర్లు, పోలూరి రామచంద్రయ్య, భాగం. రంగారావు, కొమ్మినేని భద్రయ్య, అవధూతేంద్ర భక్త మండలి కన్వీనర్ గొట్టువర్తి శివాజీ, నాగుబండి హనుమం తరావు, మహంకాళి రామనర సింహం, కోటగిరి రాము, అద్దం కి సత్యనారాయణ, మొండ్రు పుల్లయ్య తదితరులు పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు.



# తల్లాడలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**తల్లాడ, ఏప్రిల్ 06, ప్రభాతవార్త**

తల్లాడ మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు ఆదివారం జరుపుకున్నారు. మండల పరిధిలోని పాత పినపాకలో శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక చలువ పందిళ్ళు ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ముందుగా ముత్యాల తలంబ్రాలను ఆలయ కమిటి చైర్మన్ నర్వనేని లక్ష్మణరావు దంపతులు మేళ, తాళాలతో ఇంటి నుండి ఆలయానికి తరలివెళ్ళారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే మల్లారం, తల్లాడ గ్రామాలలో జరిగిన వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



# తల్లాడలో బిజేపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**తల్లాడ, ఏప్రిల్ 06, ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తల్లాడ, మల్లారం గ్రామాల్లో బిజేపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. 45వ ఆవిర్భావ దినత్సోవ వేడుకలు తల్లాడలో మండల అధ్యక్షులు ఆపద వెంకట రామారావు, మల్లారంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె కృష్ణారావు ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా జెండాను ఈవి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాయల రమేష్, బాలాజీనాయక్, చోడా నాగేశ్వరరావు, సంగీతం సాయి చంద్, చల్లా నరేష్, పెరిక కిరణ్, బుద్దగిరి రామారావు, తమ్మిశెట్టి కృష్ణ, రాంబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

- భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం

**వైరా/వైరారూరల్,ఏప్రిల్06,ప్రభాతవార్త:**



వైరా మండంలో సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. వైరా శ్రీకోదండరామస్వామి దేవాలయంలో అత్యంత వైభవోపేతంగా స్వామి వారి కళ్యాణం మంత్రోచ్ఛరణతో ఘనంగా కళ్యాణం నిర్వహించారు. మండలంలోని గొల్లపూడి శ్రీపులిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి, వైరా షిరిడి సాయిబాబా మందిరం, శ్రీహరిహరసుత అయ్యప్పక్షేత్రం, సోమవరం దాసాంజనేయస్వామి దేవాలయంలో కళ్యాణం నిర్వహించారు. అన్ని దేవాలయాల్లో రామనామ జపంతో భక్తులు హోరెత్తించారు. కళ్యాణం తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. స్వస్తిశ్రీ వ్యవహారిక చాంద్రమానైన శ్రీ విశ్వ వసు నామ సంవత్సరం చైత్రమాస శుద్ధ నవమి పునర్వసు నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నం సుముహూర్తమున అయోధ్య నగరాధీశులు శ్రీదశరథ మహారాజు జేష్ట పుత్రుడు శ్రీరామచంద్రమూర్తికి మిథుల నగరాధీశులు శ్రీజనక మహారాజు జేష్ట పుత్రిక శ్రీసీతాదేవితో ఆదివారం మధ్యాహ్నం 12గంటల ఐదు నిముషాలకు దేవాలయాల్లో కళ్యాణం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజల తమ గోవులను ఎద్దులు గొర్రెలను దేవాలయం ప్రాంగణం చుట్టూ తిప్పి పూజలు నిర్వహించారు. శ్రీకోదండరామస్వామి దేవాలయం, శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో భాజాభజంత్రీలు సందడితో రాములోరి కళ్యాణం కమనీయంగా కన్నుల పండుగగా జరిగింది. ఈ అపురూప దృశ్యాన్ని కనులారా తిలకించేందుకు భక్తులు దేవాలయాల్లో పోటెత్తారు. శ్రీరామ జై రామ జైజై రామ అంటూ శ్రీరామ నామస్మరణతో ఎటుచూసినా జై శ్రీరామ్ జై శ్రీరామ్ అనే నామ జపంతో భక్తజనం సందోహం పులకించింది. శ్రీకోదండరామ స్వామి దేవాలయంలో మిట్టపల్లి నాగేశ్వరరావు(గోల్డ్‌షాపు), అనురాధ దంపతులు, మిట్టపల్లి జగన్మోహన్‌రావు, మహాలక్ష్మి దంపతులు, మిట్టపల్లి శ్రీనివాసరావు, మంజుల దంపతులు, శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో నంబూరి రామారావు, శ్రీదేవి దంపతులు, లగడపాటి బోస్ దంపతులు, రాయల శ్రీనివాసరావు, రోజా దంపతులు పీఠల మీద కూర్చొని కళ్యానం నిర్వహించారు. శ్రీకోదండ రామాలయంలో స్వచ్ఛంద సంస్థ శ్రీవైష్ణవి ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్ మజ్జిగ వాటర్ ప్యాకెట్లను అందించారు. భక్తులకు ప్రసాదాలను సాకేత్‌కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, పద్మావతి దంపతులు అందించారు. గొల్లపూడి శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవవాలయం, శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం, గొల్లగూడెం కోదండ రామాలయంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. షిరిడి సాయిబాబా మందిరంలో మూడు ప్రత్యేక కౌంటర్లలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, ఏడునూతల బుచ్చిరామారావు, రంగా సత్యనారాయణ, చెరుకూరు శ్రీనివాసరావు,అబ్బూరి రమేష్, బాబా మందిరం చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, మిద్దె సుబ్బారావు, నల్లమోతు వెంకటేశ్వరరావు, తల్లపురెడినడ గోపాలకృష్ణారెడ్డి, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. గొల్లగూడెం రామాలయంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుండ్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్‌రాయి కళ్యాణంలో పాల్గొని అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. శ్రీకోదండరామస్వామి దేవవాలయంలో మాజీ శాసనసభ్యులు కొండబాట కోటేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి కిరణ్‌కుమార్, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కొప్పురావూరి శబరినాధ్, శ్రీరామనేని శ్రీనివాసరావు, వైరా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సాగర్ దంపతులు, ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు దంపతులు, ఈవో ఎస్‌వైడి.ప్రసాద్, మేనేజర్ శ్రీనివాసరావు తదితరులు కళ్యాణ

# రాములోరి సన్నిధిలో సీఎంను, డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే...





**సత్తుపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

శ్రీరామనవమి పండగ పురస్కరించుకొని ఆదివారం దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో శ్రీ రాములోరి సన్నిధిలో జరిగే శ్రీరామనవమి వేడుకలకు అత్యంత అంగరంగ వైభవంగా రామాలయాన్ని తీర్చిదిద్దారు. ఈ నవమి ఉత్సవాలకు పూర్వం నుండి ముఖ్యమంత్రి చే ముత్యాల తలంబ్రాలు భద్రాచలం తీసుకురావడం ఆనవాయితీగా వస్తుంది. ఈసారి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి దంపతులు ముఖ్యమంత్రి అయిన తర్వాత తొలిసారిగా ముత్యాల తలంబ్రాలు ఆదివారం భద్రాచలం తీసుకురావడం జరిగింది. ఈ వేడుకలకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులను మీథులానగరం స్టేడియం లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయ నందు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అలాగే భద్రాచలం నవమి వేడుకలకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద మర్యాదపూర్వకంగా రాములోరి సన్నిధిలో కలుసుకోవడం జరిగింది.

## సత్తుపల్లి లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు...

### - రామాలయాల్లో భక్తులతో రామనామ స్వరంతో మార్మోగాయి

### - దేవాలయాల్లో పూజలు చేసిన డాక్టర్ మట్ట...

**సత్తుపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**





శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో మారుమూల గ్రామాల్లో రామాలయాలను ఆలయ కమిటీలఆధ్వర్యంలో ముస్తాబు చేసి చలువ పందిళ్ల ఏర్పాటు చేసి ఆదివారం ఆలయాల్లో భక్తులతో రామనామ స్వరంతో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు జరుపుకున్నారు. భద్రాచలంలో శ్రీ సీతారాముల కళ్యాణం అభిజిత్ లగ్నం నందు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో స్వామివారికి కళ్యాణ మహోత్సవం జరిగిన సమయానికి ఈ ప్రాంతంలో కూడా ఆలయాల్లో అర్చకులు రాములవారి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది. నియోజకవర్గంలో సత్తుపల్లి పెనుబల్లి కల్లూరు తదితర మండలాల్లోని గ్రామాల్లో ఏం చేసియున్న శ్రీ కోదండ రామాలయాల్లో ఈ నవమి వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ ఆయనతోపాటు సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు భాగం నీరజ చౌదరి లు హాజరై ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం పలు దేవాలయాల్లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాలను డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ స్వయంగా ప్రారంభించి భక్తులకు వడ్డించారు. ఈ నవమి వేడుకల్లో ఆలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీలు ప్రత్యేక పందిర్లు షామియానాలు ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలను అందించారు.

### - గీతా మందిరంలో వేడుకలు...

సత్తుపల్లి పట్టణంలో ఏం చేసియున్న గీతా మందిరంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం అర్చక స్వాముల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజా కార్యక్రమాలు చేసుకుని అనంతరం ఈ కళ్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవాధ్యక్షులు గుడివాడ వీర రాఘవ వెంకటేశ్వరావు ట్రస్ట్ చైర్మన్ కొత్తూరు రాజేశ్వరరావు (రాజా) నిర్వాహ కమిటీ చైర్మన్ ఏపూరు పురుషోత్తం ట్రస్ట్ కార్యదర్శి గుడివాడ చక్రధర్ నాగారపు సుబ్బారావు మల్లూరు పురుషోత్తం చెక్క భాస్కరరావు వనమా గురునాథం గుడిమెట్ల రామకృష్ణ విజయ్ శిరీష రత్నకుమారి వనమాలక్ష్మి సత్యవతి పుష్పవతి స్వరాజ్యలక్ష్మి మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణ మహోత్సవం తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మట్టా

**కల్లూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:**



కల్లూరు మండలం, కల్లూరు పట్టణం లో పుల్లయ్య బంజర్ రోడ్, కప్పలబంధం రోడ్, ఖాన్ ఖాన్ పేట, చిన్న కోరుకొండి, పెద్ద కోరుకోండి, ఎర్ర బోయినపల్లి తదితర గ్రామాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ భక్తులతో కలిసి పూజా కార్యక్రమం లో పాల్గొని మజ్జిగ పంపిణి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, ఆళ్లకుంట నరసింహారావు, దారా రంగ, పెద్ద బోయన శ్రీనివాససరావు, రాజబోయిన శ్రీనివాసరావు, నోటి కృష్ణారెడ్డి, రామ నరసయ్య, కల్లూరు మండలం, పట్టణం లో పుల్లయ్య బంజర్ రోడ్, కప్పలబంధం రోడ్, ఖాన్ ఖాన్ పేట గ్రామ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## రంగ రంగ వైభోగంగా రాములోరి కళ్యాణం

**కల్లూరు, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:**



కల్లూరు మండల పరిధిలోని వీరబ్రహ్మేంద్ర నగర్, శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ఆవరణలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ ఎంపీపీ అత్తునూరి రంగారెడ్డి, కల్లూరు మాజీ సొసైటీ చైర్మన్ లక్కినేని కృష్ణ, మరియు ఆలయ కమిటీ చైర్మన్ తూముల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పోలోజు గోపాచారి, కంభంపాటి నరసింహ చారి, పోలోజు సుధాకరాచారి, రామడుగు కృష్ణమాచారి పోలోజు వెంకట సత్యనారాయణ, సంగోజు రవీంద్ర చారి, సత్తెనపల్లి శ్రీరాములు, పథకముడి శ్రీకాంత్, చింతోజ్ నాగభూషణాచారి, ముచ్చర్ల వేణుమాధవాచారి, సుంకర రమేష్, రామడుగు శ్రీనివాసాచారి, ఆలయ అర్చకులు శివ నాగ చారి, గ్రామ పెద్దలు మహిళలు అందరూ పాల్గొని సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించారు.




## సత్తుపల్లిలో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ వేడుకలు...

**సత్తుపల్లి ఏప్రిల్ 6 ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సత్తుపల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ లు హాజరై వారు ప్రసంగిస్తూ భారతీయ జనతా పార్టీ అంత్యోదయ సిద్ధాంతాన్ని పునాదిగా ఏర్పడిందని అంత్యోదయ అంటే సమాజంలోని చిట్టచివరి నిరుపేదకు కూడా ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు చేరేటట్లు చూడడమనేనేడు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం డైరెక్ట్ బ్యాంక్ ట్రాన్స్ఫర్ విధానం ద్వారా చాలా పథకాలకు నేరుగా లబ్ధిదారులకు చిట్టచివరి గ్రామాలకు కూడా అందే విధంగా చూస్తున్నారని అన్నారు. నాడు దీన్ దయాలు ఉపాధ్యాయ ఆదర్శంగా నేటి భారతీయ జనతా పార్టీ నడుస్తుందని, కుటుంబ రాజకీయాలకు తావు లేకుండా సమాజసేవే లక్ష్యంగా దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలిపేందుకు భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త పాటుపడతారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ విజయ కేతనం ఎగరవేయడం ఖాయమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భానోత్ విజయ్, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆచంట నాగ స్వామి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, సీనియర్ నాయకులు షేక్ రహంతుల్లా, రూరల్ మండలాధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, శివ యాదవ్, చీకటి వసంతరావు, కార్తిక్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గాదె కృష్ణారావు పెరిక కిరణ్ సంమిట రాంబాబు చల్లా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెనుబల్లి, ఏప్రిల్ 06, ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పెనుబల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు పార్టీ జెండా ఎగురవేశారు. అలాగే శ్రీ రామ నవమి సందర్భంగా అందరికీ శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మిశ్రా,జిల్లా అధికార ప్రతినిధి మధుసూధన్ ,సత్తుపల్లి టౌన్ మాజీ అధ్యక్షుడు ఆచంట నాగ స్వామి, జిల్లా కౌన్సిలర్ ఒరుగంటి రాము, ఎస్సీ మొర్చ మండల అధ్యక్షుడు పేర్ల మహేష్, నాగుబండి వెంకటేశ్వరరావు, కోనకల వెంకట స్వామి, సత్యనారాయణ రెడ్డి, గాయం నాగరాజు, రామారావు,కోటా సుధాకర్ ,వేముల రామకృష్ణ , పరమేష్, మడకం శివ కృష్ణ , చెక్కిలాల మంగేశ్వరావు, మెలుగుమాటి కిరణ్ కుమార్, కారుమంచి రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తరామదాసు జన్మస్దలంలో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు

**- అంతా రామమయంగా మారిన నేలకొండపల్లి**

నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాత, పరమ భక్తాగ్రేసరుడు, ప్రముఖ వాగ్గేయకారుడు అయిన భక్తరామదాసు జన్మస్దలమైన నేలకొండపల్లిలోని భక్తరామదాసు (కంచర్ల గోపన్న) ధ్యాన మందిరం నందు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రీసీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు జై శ్రీరామ్ అంటూ చేసిన నినాధాలతో రామదాసు జన్మస్దలం అంతా రామమయంగా మారింది. భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం వారి ఆధీనంలో గల ఇక్కడి భక్తరామదాసు ధ్యాన మందిరం నందు జరుగుతున్న శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ వేడుకలకు భద్రాద్రి దేవస్దానం తరుపున శ్రీస్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలకు గాను ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, ప్రసాదాలు, కళ్యాణం ఖర్చులు పంపారు. భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్ ఆధ్వర్యంలో శ్రీస్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్దానిక గ్రామ ప్రముఖులు ఈగ అనీల్‌కుమార్, యెండూరి బ్రహ్మం, గెల్లా మహేష్, అయ్యప్ప శ్రీనివాసరావు, కనమర్లపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేసారు. అలాగే, స్దానిక వ్యాపార ప్రముఖుడు, ధనలక్ష్మీ ఎంటర్ ప్రయిజెస్ అధినేత యెండూరి బ్రహ్మం ఆధ్వర్యంలో రాంకో సిమెంట్ కంపెనీ తరుపున భక్తులకు 1500 మందికి మజ్జిగ ప్యాకెట్‌లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో స్దానిక భక్తరామదాసు విధ్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, నంచర్ల దేవిప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, మన్నె కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్దానిక పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కోనేరు ఆంజనేయస్వామి దేవాలయం నందు శ్రీసీతారామస్వామి కళ్యాణోత్సవ వేడుకలను అత్యంత ఘన ంగా నిర్వహించారు. భక్తులకు పానకం, వడపప్పు, పులిహోర



ప్రసాదాలతో పంపిణీ చేసారు. అలాగే, స్దానిక వ్యాపార ప్రముఖుడు, ధనలక్ష్మీ ఎంటర్ ప్రయిజెస్ అధినేత యెండూరి బ్రహ్మం ఆధ్వర్యంలో రాంకో సిమెంట్ కంపెనీ తరుపున భక్తులకు 2వేల మందికి మజ్జిగ ప్యాకెట్‌లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, కొరట్లగూడెం మాజీ ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, నేలకొండపల్లి మాజీ ఎంపిటిసి మెంబర్-2 దోసపాటి కల్పన, శ్రీవాసవి భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణ్యం, మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు గెల్లా జగన్‌మోహన్‌రావు, కొత్త రమేష్, యర్ర నాగేశ్వరరావు, రాయపూడి నాగేశ్వరరావు, దేవరశెట్టి లక్ష్మణరావు, కనమర్లపూడి శ్రీధర్, అయ్యప్ప శ్రీనివాసరావు, దోసపాటి అచ్యుతరామయ్య, కొత్తా వేణుబాబు, తెల్లాకుల అశోక్, కొప్పు కృష్ణమూర్తి, అప్పన ధనుంజయరావు, షరాబు పవన్‌కుమార్, కందిమళ్ళ హరిబాబు, మేళ్ళచెర్వు నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, అర్చకులు టి.మధుసూదనాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే, భైరాగిగుట్ట వద్ద గల శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయం నందు నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగవేటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు రాజపుత్ర శ్రీనివాససింగ్, గోరెంట్ల వెంకటేశ్వరరావు, పిట్టల వెంకన్న, వంగవేటి పవన్‌కుమార్, గుండా బ్రహ్మం, ఆదేవాలయం అర్చకుడు ముడుంబై రామానుజాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్దానిక శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం నందు, రామాలయం నందు శ్రీసీతారాముల కళ్యాణోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. అంతేకాక, గ్రామంలోని వివిద ప్రదేశాలలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. అలాగే, కొత్తకొత్తూరు, మంగాపురం, కొరట్లగూడెం, గువ్వలగూడెం గ్రామాలలోను, మండలం లోని వివిద రామాలయాలు, శ్రీఆంజనేయస్వామి దేవాలయాల నందు శ్రీరామనవమి నవమి కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కళ్యాణోత్సవ వేడుకలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## అంగరంగ వైభవంగా రాములోరి కల్యాణం..

**- అభిజిత్ లగ్నంలో సీతారాముల లగ్గం**

**- కల్యాణ ఘట్టాలను తిలకించి పులకించిన భక్తజనం**

**- జీళ్ళచెరువులో ఘనంగా శ్రీవారి కల్యాణం..**

**- భారీగా తరలివచ్చిన భక్తజనం..**

**- పట్టు వస్త్రాలు సమర్పించిన భక్తులు**



కూసుమంచి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :

సీతారాముల కల్యాణం వైభోపేతంగా జరిగింది.. వేలాది మంది భక్తుల కనులారా తిలకిస్తుండగా జగదభి రాముడి కల్యాణం అంగరంగవైభవంగా జరిగింది.. అభిజిత్ లగ్నం, ముల్లోకాల సుముహూర్తంన సీతారాముడి పరిణయం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో స్వయంభు వెలిసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలోని కల్యాణ మండపం వద్ద ఆదివారం సీతారాములోరి కల్యాణంను అర్చకులు ఘనంగా జరిపించారు. దేవాలయ ఛైర్మన్ ముద్రబోయిన నాగలక్ష్మిసత్యనారాయణ, పాలకమండలి, దేవదాయశాఖ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి కల్యాణ వేడుకలోను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక చూసేందుకు మండలంలో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు తరలివచ్చారు. దీంతో జీళ్ళచెరువు గ్రామంలోని రాములోరి కల్యాణ మండపం భక్తజన సందోహంతో నిండిపోయింది. అంగరంగ వైభవంగా సాగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని తిలకించిన భక్తులు పులకించి పోయారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం సివిల్ జడ్జి కుటుంబ సమేతంగా హాజరైయ్యారు. కూసుమంచిలోని రామాలయం ఆలయంలో ఆదివారం భక్తుల జయ జయ ద్వానాలు, మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ సీతారాముల కళ్యాణం కనుల పండువగా జరిగింది. చుట్టుప్రక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆ తర్వాత ఆరాధ్య దైవమైన శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని కనులారా చూసేందుకు కూసుమంచి రామాలయానికి చేరుకున్నారు. ఉదయం 10 గంటలకు ప్రధాన ఆలయం నుంచి సీతారాములతో పాటు లక్ష్మణుడు పల్లకిలో కళ్యాణ మండపానికి బయలుదేరగా భక్తుల కోలాటాలు, భజనలు, మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ మండపానికి చేర్చారు.



## ఘనంగా శ్రీరామ కల్యాణ మహోత్సవం

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:



ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల సూర్య నగర్ లో ఆదివారం శ్రీరామ కల్యాణ వేడుకను ఘనంగా నిర్వహించారు. సూర్యానగర్ తొలి సారిగా ఈ వేడుకల ను స్థానికులు ప్రారంభించారు. అత్యంత భక్తి పరవశం తో భక్తులు నవమి వేడుకను పండగ లా భక్తి తో శ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీ రాముని ,సీత మాత అడుగు జాడల్లో నడుస్తూ ధర్మాన్ని కాపాడాలని ప్రవచములు చేశారు. జై శ్రీరామ్ అంటూ భక్తులు తమ శ్రీరామ నామ స్మరణ చేసారు. సాయంత్రం వీధుల్లో స్వామి వారి శోభాయాత్ర నిర్వహించారు భక్తులు వేడుకను కన్నుల పండుగగా తిలకించారు శనివారం రోజు స్వామి వారి విగ్రహాలకు అభిషేకం పూజలు నిర్వహించారు.



## స్దానిక సంస్దల ఎన్నికలలో బిజేపిని అత్యధిక స్దానాలలో గెలిపించాలి

**-బిజేపి రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పిలుపు**

నేలకొండపల్లి, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:



రాభోయే స్దానిక సంస్దల ఎన్నికలలో బిజేపి పార్టీని అత్యధిక స్దానాలలో గెలిపించాలని బిజేపి రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నేలకొండపల్లి గ్రామం లోను, మండలం లోని వివిద గ్రామాలలో బిజేపి పార్టీ జండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడి అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తున్నారని ఆయన చెప్పారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పధకాలను బిజేపి శ్రేణులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసి బిజేపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, బిజేపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, బిజేపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్‌ఖగౌడ్, బిజేపి పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ మేకల సంతోష్‌రెడ్డి, మండల బిజేపి నాయకులు గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినుద్దీన్, రమేష్, ఎలిగేటి గిరి, కందరబోయిన గోపి, వెంకటరమణ, తంగెళ్ళ సతీష్ , కొండ హర్షవర్దన్, గెల్లా సాయి, వినోద్, ఉదయ్, నాగరాజు, కొండలు, వెంకటేష్, రామకృష్ణ, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుడి ఇంట సీఎం రేవంత్‌రెడ్డి భోజనం



### -మా జన్మధన్యం అయ్యిందంటున్న శ్రీనివాస్ కుటుంబసభ్యులు
### -అన్నం పెట్టిన ఆడబిడ్డకు చీర, సారె అందించిన సీఎం
### -సీఎం వెంట మంత్రులు, ప్రజాప్రతినిధులు
### -కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల కోలాహలంగా మారిన పారిశ్రామిక వాడ

సారపాక, ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదివారం భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవంలో పాల్గొని అనంతరం తిరుగు ప్రయాణంలో రోడ్డు మార్గాన మద్యాహ్నం 1.25 గంటలకు బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామం తాళ్ళగొమ్మూరు ప్రాంతంలో ఒక గిరిజనుడి ఇంట సీఎం భోజనం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం లబ్ధిదారుడు అయిన బూరం





శ్రీనివాస్ అనే గిరిజనుడి ఇంట్లో సన్నబియ్యంతో తయారు చేసిన వంటకాలను ఆయన రుచి చూసారు. శ్రీరామనవమి పండుగ సందర్భంగా తన ఇంటికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రినే స్వయంగా రావడంతో ఆ కుటుబానికి, సారపాక గ్రామంలోని ప్రజల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తన ఇంటికి విచ్చేసిన ముఖ్యమంత్రికి ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన సన్నబియ్యంతో పులిహోర, సేంద్రియ ఎరువులతో పండించిన ఆకుకూరలు, పప్పు, గోంగూర, చెట్నీ, పాయాసం, బెల్లం పానకం, వడపప్పు, తదితర ఆహార పదార్థానాలను వడ్డించారు. సీఎం రేవంత్‌రెడ్డి సంతోషంతో తనివి తీర భోజనం చేసి కుటుంబసభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. నిరుపేదలందరికి ఆహార భద్రత కల్పించే విధంగా తినడానికి అనుకూలమైన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉగాది పండుగ నుంచి ప్రారంభిచామని, సన్నబియ్యం పంపిణీ వలన ప్రజల నుంచి మంచి స్పదన వస్తుందని, చారిత్రాత్మకమైన ఘటనలో ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. 80 శాతానికి పైబడి బడుగు, బలహీన, దళిత, మైనార్టీ, గిరిజన ప్రజలు ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారని అన్నారు. ఈ సందర్భంలో



బూరం శ్రీనివాస్ తల్లి శంకరమ్మ తన కుటుంబ ఆర్థిక పరిస్థితులను వివరించగా ... తక్షణమే సీఎం స్పందించి కలెక్టర్‌ను సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

### -అన్నం పెట్టిన ఆడబిడ్డకు చీర, సారె అందించిన సీఎం

ఇంట భోజనం అనంతరం ముఖ్యమంత్రి శ్రీనివాస్ తల్లి పద్మావతికి తోబుట్టువుగా భావించి స్వయంగా తానే తన చేతులమీదుగా పసుపు, కుంకుమ, చీర, సారె అందించారు. దీనితో పద్మావతి పండుగ పూట ముఖ్యమంత్రి ఇంటికి రావడం చాలా ఆనందంగా ఉందని, ఇంతటి మహాభాగ్యం మాకు కలగడం పూర్వజన్మసుకృతం అని ప్రభాతవార్తతో తెలిపారు. ముఖ్యమంత్రిని తొలుత హారతి సాదరంగా మా కుటుంబసభ్యులు ఆహ్వానం పలికామని, తమ ఇంటో రేషన్‌బియ్యంతో వండిన భోజనం చేయడం ఆనందంగా ఉందని, కూరలు చాలా రుచిగా ఉన్నాయని చెప్పారని ఆనందం వ్యక్తం చేసింది. చీర, సారె అందించడంతో నాకు తోబుట్టువులు లేరు ... పండుగ రోజు దేవుడే అండగా పంపించి ఉంటారని ఆనంద బాష్పాలను వ్యక్తం



చేశారు.

### -సీఎం వెంట మంత్రులు, ప్రజాప్రతినిధులు

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### -కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల కోలాహలంగా మారిన పారిశ్రామిక వాడ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొట్టమొదటి సారిగా బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో ప్రజాసంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా సన్నబియ్యం పథకం లబ్ధిదారుని ఇంట భోజనానికి రాబోతున్నారని వార్త తెలిసిన క్షణం నుంచి ఒక్కసారిగా పారిశ్రామిక వాడ కోలాహలంగా జనసందోహానికి నిలయమంగా మారియింది. శనివారం సాయంత్రం మధ్యాహ్నం నుంచే ఇటు రెవెన్యూ, అటు పోలీసు అధికారుల హడావుడిగాతో తాళ్ళగొమ్మూరు ప్రాంత ప్రజలు అసలు ఏంజరుగుతుంతో అర్థంకాక విస్మయానికి లోనయ్యారు. తీరా రాష్ట్ర ముఖ్యమంత్రే తమ ప్రాంతానికి వస్తున్నారని తెలియగానే ప్రతి ఇంటా శ్రీరామనవమి పండుగ వేడుకలు వచ్చినట్లు పండుగ వాతావరణం సంతరించుకుంది. సీతారాముల కళ్యాణం అనంతరం సారపాక గ్రామానికి విచ్చేసిన ముఖ్యమంత్రికి, రాష్ట్ర మంత్రులకు ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బ్రహ్మరథం పట్టారు. భోజన కార్యక్రమం ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి కార్యకర్తలతో కలశాలనం చేస్తూ ఉత్సాహాన్ని పూరించారు. అనంతరం అక్కడ నుంచి ఐటీసీ పీఎస్‌పీడీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన



హెలీప్యాడ్‌కు చేరుకుని ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ విధంగా ముఖ్యమంత్రి భద్రాద్రి పర్యటన దిగ్విజయంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# యర్రా శ్రీకాంత్ గుండెపోటుతో మధురైలో మృతి



### శ్రీకాంత్ మరణం పార్టీకి తీరనిలోటు!!
### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా

ఖమ్మం, ఏప్రిల్ 6, ప్రభాత వార్త :!!

సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు , జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ (62 ) ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటుతో మధురైలో మరణించారు. పార్టీ అఖిల భారత మహాసభలలో పాల్గొనేందుకు ప్రతినిధిగా వెళ్ళిన శ్రీకాంత్ నిన్న మధ్యాహ్నం అస్వస్థతకు గురి కావడంతో మధురైలోని అపోలో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మరణించారు. యర్ర శ్రీకాంత్‌కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. శ్రీకాంత్ ఖమ్మం పట్టణంలో ఒక సాధారణ కార్మిక కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలో ఎస్.ఎఫ్.ఐ. వైపు ఆకర్షితుడ్కడె విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకుగా పాల్గొని కీలక పాత్ర పోషించారు. గత 37 సం.లుగా కార్మికోద్యమంలో పనిచేస్తూ అనేక ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఇంటర్మీడియెట్ వరకు చదివిన శ్రీకాంత్ 1980 సం.లో సిపిఎం పార్టీలో చేరి 1991 నుండి పూర్తికాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య కూడా ఖమ్మం పట్టణ ఐద్వా నాయకురాలిగా పనిచేస్తున్నారు. రెండు సార్లు కౌన్సిలర్‌గా ఎన్నికై భర్త బాటలో ప్రజా సేవలో




ఉన్నారు.

### పార్టీలో బాధ్యతలు :

శ్రీకాంత్ 1982!!84 వరకు ఎస్.ఎఫ్.ఐ.లో, 1991 నుండి సి.పి.ఎం. పూర్తికాలం కార్యకర్తగా, 1995లో సి.ఐ.టి.యు. ఖమ్మం పట్టణ కార్యదర్శిగా, 2002లో పార్టీ ఖమ్మం టౌన్ కార్యదర్శిగా, 2009లో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2011లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికై నేటికీ కొనసాగుతున్నారు. 2019లో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులుగా మొదటిసారిగా తీసుకున్నారు. తిరిగి 2021, 2025 సం.లలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో కూడా రాష్ట్ర కమిటి సభ్యులుగా ఎన్నికైనారు. ఉద్యమ నేపథ్యం : 14 సం.ల వయసులోనే ఉద్యమంలోకి రావడం జరిగింది. చంద్రబాబు ప్రభుత్వ కాలంలో అసంఘటితరంగ కార్మికులు 1300 మందిని



సమీకరించి దీర్ఘకాలిక పోరాటం చేయటంవల్ల పి.ఎఫ్.లు, ఇతర సౌకర్యాలు సాధించటం జరిగింది. 2000 సం.లో జరిగిన విద్యుత్ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఖమ్మం గ్రైన్‌మార్కెట్‌లో కార్మికులను ఏకంచేయడంతోపాటు, వేతనాలు, ఇతర సమస్యలపై పోరాటాలు నిర్వహించి ఫలితాలు



సాధించారు. పట్టణ ఇళ్ళ స్థలాల సమస్యపై 10 సం.లపాటు జరిగిన సుదీర్ఘపోరాటానికి నాయకత్వం వహించటం జరిగింది.

### పట్టణ పేదలకు వెంకటగిరి,

కోటనారాయణపురం, సత్యనారాయణపురం తదితర ప్రాంతాల్లో ఇళ్ళ స్థలాలు, ఇళ్ల సి.పి.ఎం. పోరాట ఫలితంగా వచ్చాయి. ఆ పోరాటాలన్నింటిలో శ్రీకాంత్ పాల్గొన్నారు. 2007 భూపోరాటం, 2004లో ఖమ్మం ఎం.ఆర్.ఓ. కార్యాలయం ఎదురుగా జరిగిన 9 రోజుల ఆమరణ దీక్షలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయం ముందు ఇండ్ల స్థలాల కోసం 5 రోజుల పాటు దీక్షలో పాల్గొన్నారు. విద్యుత్ పోరాటంలో 21 రోజులు జైలు జీవితం గడిపారు. గ్రైన్ మార్కెట్ తరలింపును వ్యతిరేకిస్తూ అన్ని వర్గాలవారిని కలుపుకొని పోరాటాలు నిర్వహించడం ద్వారా మార్కెట్ తరలింపును తాత్కాలికంగా నిలుపుదలచేయడం జరిగింది. పట్టణంలో పార్టీ విస్తరణ, నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. శ్రీకాంత్ మరణం పార్టీకి, ప్రజా సంఘాలకు తీరని లోటని, ఆయన మరణానికి సంతాపం, కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నట్లు నున్నా తెలిపారు.